# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 02, జూన్ 2025 | 16 పేజీలు



ప్రభుత్వ అసైన్డ్‌కు పట్టా ఇచ్చిన భూమి ఇదే..

# నిబంధనలకు.. నిలువు పాతర!

**చంద్రుగొండ, ప్రభాతవార్త :** లంచగొండి అధికారులు అండ ఉంటే చాలు అసైన్డ్ భూములైన అటవీ భూములైన పట్టా చేయించుకోవచ్చు... లక్షలు లంచం పెట్టి కోట్లు సంపాదించవచ్చు... నిబంధనలు ఉల్లంఘన జరిగిన చోట వాటిని కాపాడే శాఖ కాస్త కళ్ళు మూసుకుంటే చాలు... దేన్నైనా అవలీలగా అమ్మేసే మాయగాళ్లు ఉన్నారు ఇక్కడ... చంద్రుగొండ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల క్రయ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి..

**ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్నారు**

**అధికారుల అండతోనే అక్రమ మార్గంలో భూముల పట్టాలు**

**లక్షలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు**



2వ పేజీలో...

కొత్తగూడెం సింగరేణి ఉద్యోగి కొన్న అసైన్డ్ భూమి

చంద్రుగొండ మండలంలో ప్రభుత్వ భూములు క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వాటికి రెవెన్యూ అధికారులకు ఎకరానికి లక్షలలో ముట్టజెప్పి దొడ్డిదారిలో పట్టాదారు పాసు బుక్కులు పొంది వాటికి రైతు బంధు తీసుకున్నట్లు సమాచారం. మండలంలో కొందరు ముందుగానే అధికారులతో మాట్లాడుకుని ప్రభుత్వ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి వాటికి దొడ్డి దారిలో పట్టాదారు పాస్ బుక్కులు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకు అంటగట్టి నాలుగు రెట్లు వసులు చేసినట్లు తెలుస్తుంది .అదే తరహాలో కొన్ని నెలల క్రితం మద్దుకూరు నుండి బాలికుంట వెళ్లే రోడ్డు లో అసైన్డ్ భూమి సుమారు

# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే.. కన్నీళ్లేనా?

**అడబిడ్డలకు శూన్య "హస్తం"..**

- గూడు చెదిరిన పక్షుల్లా నల్లపునేని కోటయ్య కుటుంబం..
- దశాబ్దాల సేవలకు రోడ్డున పడేసేలా బహుమానం..
- అక్రమ రిజిస్ట్రేషన్లతో అవిరైపోయిన ఆస్తులు..
- పాపంలో పాలుపంచుకున్న రెవెన్యూ అధికారులు..
- ఒంటరి మహిళల గోడు పట్టని కాంగ్రెస్ నేతలు.

**మాటలకే పరిమితమైన మంత్రి పొంగులేటి హామీలు**



16 లో..

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు కుడి భుజం గా.. కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా.. తుది శ్వాస వరకూ పార్టీ కోసమే పనిచేసిన నల్లపునేని



2వ పేజీలో...

## భద్రాద్రి దేవస్థానంలో అన్యమత ప్రచారం

-శేషవస్త్రాల విక్రయ కాంట్రాక్టర్‌పై ఈవో ఫిర్యాదు చేసిన భక్తులు

-విచారించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఈవో

-సదరు కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ



## నిబంధనలకు నిలువు పాతర!

(మొదటి పేజీ తరువాయి..)

ఇంకా దారుణం ఏమిటి అంటే మండల కేంద్రానికి కుత వేటు దూరంలోనే ఉన్న దామరచర్ల గ్రామ శివారు మద్దుకూరు వెళ్లే జాతీయ రహదారి కి 50 మీటర్ల దూరంలోనే పట్టుమని నెలరోజుల క్రితమే మద్దుకూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఆదినములో ఉన్న ప్రభుత్వ భూమిని దామరచర్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఒక్కో ఎకరానికి సుమారు నాలుగు నుండి 5 లక్షల రూపాయలు చొప్పున మొత్తం నాలుగు ఎకరాలకు పైగా కొనుగోలు చేయడమే కాకుండా అందులో జమాయిల్ మొక్కలు వేసేందుకు కల్టివేషన్ చేసి బోర్ వేయించి విద్యుత్ కనెక్షన్ తీసుకునే అందుకు వేరే వారి పట్టా పాస్ బుక్కులు పెట్టి రెవిన్యూ అధికారుల వద్ద నుండి అనుమతులు తీసుకొనివిద్యుత్ అధికారులకు ధ్రువ పత్రాలు అందజేయడంతో ఫీల్డ్ మీదికి వెళ్ళిన విద్యుత్ అధికారులకు అది ప్రభుత్వ భూమి అని తెలియడంతో తప్పుడు ధ్రువపత్రాలతో అధికారులను మోసం చేశావంటూ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి నిరాకరించినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే మండలంలో క్రీడ ప్రాంగణం లేక విద్యార్థులు మండల ప్రజలు విద్యార్థి సంఘాలు ఎన్నోసార్లు ఎందరో నాయకులకు అధికారులకు మండల కేంద్రంలో గ్రౌండ్ ఏర్పాటు చేయాలని వేడుకున్నారు. ఆ గ్రౌండ్ ఏదో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న ఈ ప్రభుత్వ స్థలములో ఏర్పాటు చేస్తే మండల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అని మండల ప్రజలతో పాటు పలు విద్యార్థి సంఘాలు కోరుచున్నారు. జిల్లా కలెక్టర్ మండలంలో జరుగుతున్న దానిపై దృష్టి సారించికపోతే అదే గ్రామంలో ఉన్న దొరకు చెందిన వందల ఎకరాల భూమి సర్వే నెంబర్లలో ప్రక్కనే ఈ భూమి ఉండటంతో ఏదో ఒక సర్వే నంబర్ ఇచ్చి దీనికి కూడా పట్టాదారు పాస్ బుక్ తీసుకునే అందుకు ఏర్పాటు కూడా చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినబడుచున్నాయి .ఈ తతంగం అంత రెవిన్యూ అధికారుల కనుసన్నులలోజరుగుతుంది అనడానికి కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమి పక్కన నుండే ప్రతిరోజు తాసిల్దార్ మద్దుకూరులో ఉంటున్న తన ఇంటికి వెళ్లే మార్గమధ్యలో ఉండటం ఆ శాఖకు అంతా తెలిసే జరుగుతుంది అనడానికి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అనుకుంటా ? మండలంలో ప్రభుత్వ భూములు క్రయవిక్రయాలు జోరుగా జరుగుతున్నట్లుగానే ఎస్ టి నాన్ ఎస్టి అనే కాకుండా ప్రభుత్వ భూములు సైతం పాస్ బుక్కులు జారీ చేసి లక్షలు కూడ పెట్టుకున్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు దొడ్డిదారిలో చేస్తున్న పట్టాదారి పాసుబుక్కులపై కొందరు సమాచార చట్ట హక్కు ద్వారా అడిగినా నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో మరింత అనుమానానికి తవిస్తుంది ఇదే విషయంపై పలువురు జిల్లా కలెక్టర్ ను సైతం కలిసినట్లు సమాచారం . ఈ కథ ఇలా ఉంటే మండలానికి జూనియర్ కళాశాల మంజూరు కాగా నిర్మాణం చేపట్టే అందుకు ప్రభుత్వ స్థలం సేకరణలో రెవెన్యూ అధికారులు ఆగ మేఘాలపై అయ్యన్న పాలెం ప్రక్కన సీతయ్య గూడెం వెళ్లే రోడ్డు వెంట ఉన్న సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి కళాశాల కట్టే అందుకు వీలుగా అందులో ఉన్న ఇటుక బట్టీలను తొలగించే క్రమంలో ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారులకు వాగి వాదం జరిగిఆగిపోయిన దానిలో కూడా అధికారులు మియా మియాలకు తల ఒగ్గి ఎకరం ఆక్రమణదారులకు ఇచ్చి రెండు ఎకరాలు తీసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం మండల ప్రజలకు తెలిసి తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రభుత్వ స్థలము ఎంత ఉంటే అంత తీసి కళాశాల కట్టి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు.

**ఈ నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి క్రీడా ప్రాంగణం కి అధికారులు కేటాయించాలి : మూడు బాలాజీ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి**

చంద్రుగొండ మండల కేంద్రంలో క్రీడ ప్రాంగణం ఎంతో అవసరం అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు మండలంలో ప్రభుత్వ భూమి వందల ఎకరాలు ఉన్న క్రీడ ప్రాంగణం స్థలం తీయడంలో అధికారులు విఫలమైనారు . దీంతో ప్రభుత్వ భూములు కొందరు కొనుగోలు చేసి వాటికి దొడ్డిదారిలో పట్టా లు చేయించుకుంటున్నారు ఈ మధ్యకాలంలో దామరచర్ల గ్రామ శివారులో ప్రభుత్వ భూమి నాలుగు ఎకరాలు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది . ఆ భూమి జాతీయ రహదారి పక్కనే ఉన్నందున నాలుగు ఎకరాలు ప్రభుత్వ భూమిని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకొని మండల ప్రజల కోసం క్రీడ ప్రాంగణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు .




## భద్రాద్రి దేవస్థానంలో అన్యమత ప్రచారం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఓ కాంట్రాక్టర్ అన్యమత ప్రచారంలో ఉన్న కవర్‌లలో శ్రీస్వామి వారి శేషవస్త్రాలను విక్రయిస్తుండడం పట్ల ఓ భక్తుడు అసహనం వ్యక్తం చేసి దేవస్థాన కార్యనిర్వహణాధికారికు ఫిర్యాదు చేశాడు. వివరాలలోకి వెళితే.... శ్రీస్వామి వారి శేషవస్త్రాలను భక్తులకు అమ్మేందుకు దేవస్థాన యంత్రాంగం టెండర్లను ఆహ్వానించగా హెచ్చుపాటదారుడిగా ఓ కాంట్రాక్టర్ పాడుకున్నాడు. దీంతో దేవస్థానం ఆవరణంలో శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయం పక్కన కౌంటర్‌ను ఏర్పాటు చేసి శ్రీస్వామి వారి శేషవస్త్రాలను అమ్ముతున్న క్రమంలో ఆ వస్త్రాలను క్రిస్టియన్ స్లోగన్ ఉన్న కవర్‌లో పెట్టి భక్తులకు విక్రయిస్తున్నాడు. ఆదివారం గుంటూరుకు జనార్ధన్ అనే భక్తుడు స్వామి వారి వస్త్రాలను కొనుగోలు చేయగా ఆ కవర్‌ను చూసి నిర్ఘాంతపోయాడు. కౌంటర్ వద్ద విక్రయిస్తున్న సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా .. విచారించి చర్యలు తీసుకుంటానని సదరు భక్తుడికి హామీ ఇచ్చారు.

విచారించిన దేవస్థాన యంత్రాంగం సదరు కాంట్రాక్టర్ వద్ద ఉన్న కవర్ల బండిల్స్‌ను పరిశీలించారు. కేవలం ఒక బండిల్లో 2 కవర్లు మాత్రమే అన్యమతంకు చెందినవి ఉన్నాయని, అవి స్క్రాప్‌లో తీసుకున్నవిగా గుర్తించి సదరు కాంట్రాక్టర్ ఉద్దేశ్యపూర్వకంగా కానీ, ఎవరి ఒత్తిడితో కానీ చేసినట్లుగా లేదని గమనించారు.

వెంటనే కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్పందించి వారి వద్ద ఉన్న మొత్తం బండిల్స్‌ను సీజ్ చేసి సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకూడదని, రామభక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు..

## మున్సిపాలిటి కేంద్రాల్లో ఉపాధిహామి పనులు కల్పించాలి

*మరిపెడ,జూన్1,ప్రభాతవార్త:*

మున్సిపాలిటి కేంద్రాల్లో మహాత్మజాతీయ ఉపాధిహామి పనులను కల్పించాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అక్కినపల్లి రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు డివిజన్‌కేంద్రంలో జూన్ 8న మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉపాధిహామి పనులు కార్మికులకు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200రోజుల పని దినాలు కల్పించి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అవినీతికి అడ్డాగా మారిందన్నారు. అవినీతికి పాల్పడ్డ వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా అక్కినపల్లి రాములు, మండల ప్రధానకార్యదర్శిగా ఉడుగుల లింగన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మారగాని బాలకృష్ణ, ఉడుగుల లింగన్న, వీరేందర్, అంజి, రవి, పున్నయ్య, వీరన్న పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్1,ప్రభాతవార్త:*

నకిలీ విత్తనాలతో పాటు నకిలీ పురుగుమందులు, ఎరువులను అరికట్టాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ఇప్పటికే ప్రారంభమైందని మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు చేరుకున్నట్లు వార్తలు వస్తున్నాయని వీటిని తక్షణమే అరికట్టాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారి లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి,ఎస్టి రైతులకు ఉచితంగా, బిసి రైతులకు 50శాతం సబ్సిడితో విత్తనాలు సరఫరా చేయలని, బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతులతో సదస్సులు నిర్వహిస్తూ భూసార పరీక్షలు ప్రభుత్వమే ఉచితంగా నిర్వహించాలని పంట మార్పిడి గురించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్‌భీమాను అన్ని రకాల పంటలకు వర్తింపజేయాలని, రైతుబంధు, రైతుభీమా కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలని పోడురైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బండ ఐలయ్య, సక్రు, యాకన్న, లింగన్న, మురళి, ఎస్.కె. బాబన్న, చింత వెంకన్న, వెంకన్న, గుజ్జు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గార్ల, జూన్1 ప్రభాతవార్త:*

నిత్యం ప్రజల మద్యనే ఉంటు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తు దోపిడి, అసమానతలు లేని నవసమాజ నిర్మాణం కోసం పోరాటాలు చేసిన మల్లన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆశయాల సాధన బాటలో పయనించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. మల్లన్న 13వ వర్ధంతి సందర్భంగా మండల పరిధి గోపాలపురం గ్రామంలో పార్టి గ్రామకార్యదర్శి సిహెచ్ గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి ప్రదర్శన, సభలో ఆయన పాల్గొని మాట్లాడుతు చిన్నవయస్సులోనే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడై విద్యార్థిసంఘం నుండి యువజన సంఘం నాయకుడిగా, మండల కమిటి నాయకుడిగా ఎదిగి విద్యార్థి, యువత, ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరటాలు చేయడమే కాక పార్టి బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. అకస్మిక గుండెపోటుతో మరణం పార్టికి తీరనిలోటన్నారు. ఆయన కలలు, ఆశయాల సాధన కోసం పోరాడినాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అనిఅన్నారు. కేంద్రప్రభుత్వం కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులపై చేస్తున్న ఎన్‌కౌంటర్లను వెంటనే ఆపాలని, వెంటనే శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో న్యూడెమక్రసి రాష్ట్ర నాయకులు బండారు ఐలయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్రనాయకులు జడ సీతారామయ్య, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, మట్టపల్లి వీరభద్రం, మాళోత్ మాన్య, రాందాస్, గోళ్ళ మాధవరావు, మాళోత్ మానియా, భద్రాజి, కొండయ్య, మట్టపల్లి వెంకన్న, రామకృష్ణ, గొల్ల వెంకన్న, కొండయ్య, వెంకటబి, నర్సు, రుక్మారావు, తదితరులున్నారు.

## జూన్ 3నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

*బయ్యారం,జూన్1,ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3నుండి 13వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దారు సి.హెచ్ నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం అమల్లో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల రైతులు ఏమైనా భూ సమస్యలు ఉన్నట్లైతే రెవెన్యూ అధికారులకు ధరఖాస్తులు అందించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్1,ప్రభాతవార్త:*

నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి రైతులకు కొద్దిమొత్తంలో విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మల్యాల కృషివిజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ ఎస్.మాలతి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధనల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగుచేసిన తర్వాత ఉత్పత్తి అయిన విత్తనాన్ని గ్రామంలోని తొటి రైతులకు అందజేయాలన్నారు. ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు తీసుకొని రానున్న రెండు,మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామం విత్తన స్వయంసమృద్ధి సాదించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం అన్నారు. నేడు జిల్లా కలెక్టరేట్‌లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిధి ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఇతర గౌరవ అతిధుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభం అవుతుందని తెలిపారు.

# దేశానికి వెలుగు అందిస్తున్న కార్మికుల పట్ల సింగరేణి నిరక్ష్యం

### -4న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు టిబిజికెఎస్ దీక్ష
### -యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



భూ గర్భంలోకి వెళ్లి దినదినం ప్రాణగండంతో రక్తాన్ని సైతం చెమటగా మార్చి ఈ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం నిరక్ష్యం వహిస్తోందని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనేక ఏళ్లుగా ఆసుపత్రులను నడిపిస్తున్న సింగరేణి యాజమాన్యం రోజురోజుకు మరింత మెరుగైన సేవలు అందించే బదులు నామ మాత్రంగానే సేవలు అందిస్తోందని, నిపుణ్కులెన వైద్యులను నియమించకుండా నిరక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. నిత్యం ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న వాటి నివారణకు చర్యలు తీసుకోకుండా నామమాత్రపు వైద్యం అందించి ప్రాణాల మీదకు వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి పంపిస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిరచారు. సింగరేణి ఆసుపత్రులలో నిపుణ్కులెన వైద్యులు అందుబాటులో లేని కారణంగా కార్మికులు, వారి కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా చితికిపోతున్నారని, సింగరేణిలో ప్రధానమైన రామగుండం ఆసుపత్రిలలో నిపుణ్కులెన వైద్యులు అందుబాటులో లేరంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని, వైద్యం కోసం వచ్చిన వారికి సరైన మందులు ఇవ్వడం లేదని, లోకల్ పర్చేస్‌లో తెప్పించడం లేదని అన్నారు. దీని ఫలితంగా కార్మికులు, వారి కుటుంబాలు తిరిగి తిరిగి వేసారి ప్రైవేట్‌గా మందులు కొనుక్కుంటున్నారని, అనేక సార్లు యాజమాన్యానికి విన్నవించినా పరిస్థితిలో మార్పు రాకపోవడం విచారకరమని అన్నారు. 30 వేల కోట్ల వార్షిక ఆదాయం కలిగిన సింగరేణి సంస్థ తన ఉద్యోగుల కోసం అన్ని సౌకర్యాలు కలిని ఆసుపత్రిని నిర్మించక పోవడం బాధాకరమని, ఈ విషయంలో యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ నెల 4న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు దీక్ష తలపెట్టామని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, లావుడ్య వెంకటేష్, పింగిలి సంపత్ రెడ్డి, చెల్కలపల్లి శ్రీనివాస్, మాదం పెళ్లి రాజేశం, కొండ్ర ఆంజనేయులు, పల్లె సురేందర్, మీసా రాజు, వాసర్ల జోసెఫ్, రవి, గడ్డి శ్రీనివాస్, అప్సర్ పాషా, రహమాన్, సాయి చరణ్, ప్రసాద్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దాత ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

### ఎమ్మెల్యే విజ్జన్నను మంత్రిగా చూడాలని ప్రజల ఆకాంక్ష

ఓదెల-ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు ఘనంగా పాలాభిషేకం చేసినారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండలం రూపు నారాయణపేట మానేరు నదిపై 80 కోట్ల రూపాయలతో హై లేవల్ వంతెన నిర్మాణం, ఓదెల మండల కేంద్రంలో 90 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంక్ నిర్మాణం, 13 కోట్ల రూపాయలతో ఓదెల గ్రామం నుండి పెగడపల్లి వరకు డబల్ రోడ్డు అలాగే ఓదెల గ్రామం నుండి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు సెంటర్ లైటింగ్ తో డబల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు వారన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో అత్యధిక మెజార్టీతో విజయ రమణా రావును ఓదెల మండల ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు అదే స్ఫూర్తి , అదే సంక ల్పంతో ప్రజాసేవకే అంకితమై ఓదెల మండలానికి మరెన్నో అభివృద్ధి పనులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితులైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుని



మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్లు ఆకుల మహేందర్ పడాల రాజు,మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ చొప్పరి రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ బైరి రవి వంగ రాయమల్లు నిరంజన్ రెడ్డి నాగపురి రవి రెడ్డి రజినీకాంత్ వంగ శ్రీనివాస్ గోపతి సదానందం గడిగోప్పుల సంతోష్ మినుగు సంతోష్ మార్క సతీష్ రాచర్ల రాకేష్ రాచర్ల రమేష్ కొండ్ర లక్ష్మణ్ రాచర్ల ఓదెలు మాట్ల కుమారస్వామి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్ లో కిడ్నాప్ కలకలం..?

ఎండపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి పిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. గ్రామానికి చెందిన దంపతులు మనస్పర్థలతో దూరంగా ఉండడం తో పిల్లలు గ్రామంలో తండ్రి వద్దనే ఉంటున్నారు.ఇదే క్రమంలో తన భర్త విహార యాత్ర లో ఉండగా విషయం తెలుసుకున్న తల్లి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులతో కొండాపూర్ గ్రామానికి వచ్చి నిద్ర లో ఉన్న పిల్లలను తీసుకు వెళ్ళే క్రమంలో వారి మామ అప్రమత్తమై పోలీసులకి సమాచారం అందించటంతో హుటాహుటిన పోలీసులు పిల్లలను అగంతకుల నుండి రక్షించి తల్లి నీ అదుపులోకి తీసుకుని అగంతకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కాగా గ్రామంలో అర్ధరాత్రి వేల పిల్లల కిడ్నాప్ వార్త తెలియడంతో హైడ్రామా నెలకొంది.

### తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి గాయాలు

*రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :*

తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య గౌడ్ వృత్తిరీత్యా కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు మోకు జారి కిందపడ్డాడు. ఈ సంఘటనలో సదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి బాధితున్ని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## సూపర్డెంట్ కు సమ్మె నోటీసులు ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు

భూపాలపల్లి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సి ంగ్ సిబ్బంది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ నవీన్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్క్ ఏజెన్సీ కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నాం మా డిమాండ్ ఈఎఫ్ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఈనెల 08.03.2025 నాడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది ఈ నిరసన కార్యక్రమానికి అనుమతించగలరని సమ్మె నోటీసులు సూపర్డెంట్ ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు..



## నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్ట్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి పట్టణ పరిధిలో ఆరపేట ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు.ఆరపేట ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి,వారి నుండి రూ.13,750/నగదు,సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన గోల్కొండ సమ్మక్క అనే రైతు గేదె కరెంట్ షాక్ తో మృతి చెందింది. గేదె మృతి చెందడంతో సమ్మక్క తీవ్రంగా కలత చెందింది. ఆ గేదె ముర్రా జాతికి చెందిందని, 5 సంవత్సరాలన్నర వయస్సు కలిగి ఉందని, దాని మరణం వల్ల సమ్మక్కకు సుమారు 80,000 రూపాయల నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ సంఘటన సమ్మక్క కుటుంబానికి పెద్ద దెబ్బతగిల్లింది. తనను ఆదుకోవాలని బాధితురాలు సమ్మక్క అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

## సైక్లింగ్ అవగాహన ర్యాలీ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని, రోగ నిరోధక శక్తి సైతం పెరుగు తుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ అల్ఫోర్స్ డా.వి. నరేందర్‌రెడ్డి అన్నారు..ఆదివారం నగరంలోని వావిలాలపల్లిలో జిల్లా సైకిల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎంతో మందికి ఉచితంగా సైక్లింగ్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందినటువంటి క్రీడాకారులు వివిధ స్థాయిలలో నిర్వహింపబడే కొన్ని పోటీలకు సైతం ఎంపికై బహుమతులు గెలుచుకున్నారని చెప్పారు.నేటి కాలంలో కాలుష్య పొరలో కొట్టుమిట్టాడుతున్న వారికి ఉపశమనం పొందడానికై , వనరుల సంరక్షణకై సైకిల్ చేయాల్సినటువంటి బాధ్యత ఎంతగానో ఉందని గుర్తుచేశారు. ఈనెల మూడో తేదీన ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పరిష్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్ నుండి ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల వరకు సైక్లింగ్ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.డు సైక్లింగ్ బి హెల్తీ అని అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఔత్సాహికులు, క్రీడాభిమానులు ఉదయం 6 గంటల వరకు గీత భవన్ చౌరస్తా వద్దకు వారి వారి సైకిళ్లతో రావాలని కోరారు. వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని వారు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9398230614,9949700037 సంప్రదించాలని తెలిపారు.

# కార్పెంటర్ కార్మికుడికి రూ.17వేల ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో జరిగిన సర్వ సభ్యుల సమావేశంలో గత 25వ తారీఖున కరెంట్ షాక్ కొట్టి మరణించిన తుమ్మనపల్లి శ్రీను అనే కార్పెంటర్ సభ్యుడికి యూనియన్ ద్వారా సంతాపం తెలియజేస్తూ అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు అను గోజు నరసింహ చారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు రూ.17వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏ.మధుసూదనాచారి మాట్లాడుతూ ... యూనియన్‌లో సభ్యత్వం ఉన్న ప్రతి సభ్యుడికి యూనియన్ అండగా ఉంటుందని, యూనియన్ నుంచి దహన సంస్కారాలకి ఇచ్చే రూ.5వేలు అందజేయడం జరిగిందని, అదేవిధంగాయూనియన్ సర్వ సభ్యులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.12 వేలు మొత్తం కలిపి రూ.17వేలు అందజేయడం జరిగిందని అన్నారు. లేబర్ బోర్డ్ ద్వారా రావాల్సిన ఇన్సూరెన్స్ క్లైమ్‌కు కావలసిన సహాయాన్ని యూనియన్ ద్వారా అందజేస్తామని తెలిపారు. అలాగే ప్రతి సభ్యుడు యూనియన్ల సభ్యత్వం తీసుకోవాలని ఇన్సూరెన్స్ రాయించుకోవాలని, ఈ లేబర్ బోర్డ్ ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబానికి



ఆర్థికంగా అండగా ఉంటుందని, అలాగే పిల్లల చదువుకి గాను కుటుంబ పోషణకు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి అప్పారి రాము, గౌరవ సలహాదారులు బుద్దోజు శీను, కోశాధికారి కదర్ల రామ్మోహన్,కమిటీ నెంబర్ తాళబత్తుల అనిల్ కుమార్,అనుగోజు శ్రీను, అరటి కట్ల రాము, ఇలా సత్తిబాబు, జోజీ పిల్లా దుర్గాప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

# గురుకులాలకు ఆహార పదార్థాలు సరఫరా చేసేందుకు టెండర్ల ఆహ్వానం

**-ఐటిడిఎ పీవో బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల స్కూల్స్, హాస్టల్స్ కు అవసరమైన గుడ్లు, కూరగాయలు, అరటి పండ్లు మరియు స్కిన్లెస్ చికెన్ 2025 -26 విద్యా సంవత్సరమునకు సరఫరా చేయుటకు ఆసక్తిగల అమ్మకం దారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల అమ్మకం దారులు, టెండర్ ఫారం ధర రూ.2,000/ డిమాండ్ డ్రాఫ్ట్ ఉపసంచాలకులు (గి.సం.) శాఖ ఐటీడీఏ భద్రాచలం పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా సమర్పించి ఈనెల 02 తేదీ నుండి 09 తేదీ వరకు ఉపసంచాలకులు (గి.సం.) శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి టెండర్ ఫారం పొందవచ్చునని ఆయన అన్నారు. ధారావత్ సొమ్ము కూరగాయలు రూ.50,000, పండ్లు రూ.50,000, గ్రుడ్లు రూ.50,000, స్కిన్లెస్ చికెన్ రూ.50,000 డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్ ఫారంతో పాటుగా టెండర్ బాక్స్ నందు సమర్పించవలెనని, ఎస్సీ, ఎస్టీ సరఫరాదారులకు ధారావత్తు డిపాజిట్లో 20 రాయితీ కలదని, ఈనెల 9వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు తమ ఫారాలను టెండర్ బాక్స్ లో వేయాలని ఆయన అన్నారు. పాన్‌కార్డు, టిన్‌కార్డు సొంత దుకాణం, బ్యాంకు ఖాతా కలిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వారై ఉండాలని, ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్ తెరిచి ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ భద్రాచలం వారు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ తెలిపారు.

# ఏఎస్పీ భద్రాచలం నూతన టౌన్ కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం రాజుపేట కాలనీలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర అధ్యక్షతనలో భద్రాచలం టౌన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. భద్రాచలం టౌన్ అధ్యక్షులుగా పొడెం సురేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా మెస్సు నాగేశ్వరావు, జనరల్ సెక్రెటరీ గుంపెనపల్లి విజయ్, సమాచార కార్యదర్శి కుంజ వీరయ్య, ప్రధాన కార్యదర్శి కూరం బుర్రయ్య, టౌన్ కార్యదర్శులుగా కల్లూరి బాలు, సోయం రమేష్, ఎస్.భద్రంలు ఎన్నికయ్యారు. నూతన టౌన్ కమిటీకి అభినందనలు తెలుపుతూ అనంతరం డివిజన్ అధ్యక్షుడు మల్లు దొర మాట్లాడుతూ.. ఆదివాసి సమస్యలపై ముందడుగు ఉండి పని చేయాలన్నారు. జాతి సమస్యలపై అదేవిధంగా సుదూర ఆదివాసి పల్లె ప్రాంతాల నుండి ఉన్నతాధికారులకు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఆదివాసిలకు చేయూతగా వారి సమస్యలకు ముందుండాలన్నారు. అదేవిధంగా ఏళ్ల తరబడి భద్రాచలం టౌన్ లో ఆదివాసులు నివాసాలు ఉండి కొందరు అక్రమ దాదులకు బలవుతున్నారని వాపోయారు. మన ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం టౌన్‌లో వలస గెలిచే నేతల పెత్తనం మన మీద ఎక్కువైందని, దీని ఖండించాల్సిన పరిస్థితి ఉందని, టౌన్‌లో కచ్చితంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏటిఏ నాయకులు మెస్.వసంత్, ఎన్.సత్యనారాయణ, డివిజన్ నాయకులు కారం గోపాలరావు, కారం మురళి తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ కోచింగ్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ బీఎన్ఆర్**



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎన్.ఆర్ 2026 - 2027 విద్యా సంవత్సరంకు గాను ఆరవ తరగతి నవోదయ ప్రవేశాలకై జరిగే నవోదయ పరీక్ష కోసం 29 072025 తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులను చేసుకోవచ్చునని పరీక్ష జరుగు తేది 13.12.2025 అని జవహర్ నవోదయ విద్యాలయ సమితి వారు ఒక ప్రకటన విడుదల చేసినట్లు డాక్టర్.బి.ఎన్.ఆర్ తెలియజేశారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ సారపాక నందు లేదా సెల్ నెంబర్ 9866283566ను సంప్రదించాలని కోరారు.




# పాత్రికేయులకు పక్కా ఇల్లు మంజూరు చెయ్యాలి

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి**

చర్ల, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వానికి ఇటు అధికారులకు తెలియజేస్తూ నిరంతరం శ్రమించే పాత్రికేయులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం శ్రమించే పాత్రికేయుల పట్ల ఉదార స్వభావంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని జర్నలిస్టుల కుటుంబాలకు విద్య, వైద్యం రాయితీలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పాత్రికేయుల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ కల్పన లేక ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చెయ్యాలన్నారు. షెడ్యూల్ ఏరియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల చదువులకు ప్రైవేట్ పాఠశాలలు రాయితీలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉదోట సూరిబాబు కోశాధికారి, దొడ్డి హరి నాగవర్మ, ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, సభ్యులు పుష్పగిరి, జి. లక్ష్మణ్ కుమార్, బి. రాధిక, ఎం సాగర్, బి. వినోద్, మద్ది లక్ష్మీనరసింహ రెడ్డి, జి. సురేష్ రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మృతదేహం లభ్యం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి ఏకే నగర్ కాలనీ గ్రామం వద్ద కల్వర్టు సమీపంలో మృతదేహం లభ్యమైంది. మృతదేహం గుర్తుపట్టని విధంగా ఉండడంతో స్థానికులు దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో దుమ్ముగూడెం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా .. గత నాలుగు రోజుల క్రితం చర్ల మండలానికి చెందిన ఒక వ్యక్తి ఆచూకీ కనపడకపోవడంతో అతని కుటుంబసభ్యులు అతని కోసం వెతకసాగారు. కనపడకుండా పోయిన ఆ మృతదేహం తమ కుటుంసభ్యుడేమోనని భావిస్తూ కుటుంబసభ్యులు మృతదేహం వద్దకు చేరుకున్నారు.

# రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా అథ్లెట్లకు నాలుగు పతకాలు

కొత్తగూడెం టౌన్, జూన్ 1 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో జరిగిన రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్స్ పోటీలలో బద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 24 మంది పాల్గొన్నారు. జిల్లాకు 4 పతకాలు గేలుపొందారని ఇందులో 3 బంగారు పతకాలు , 1 కాంశ్య పతకాలు ఉన్నాయని బద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహీధర్ తెలిపారు .ఈ సందర్భముగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి .యుగంధర్ రెడ్డి, కార్యదర్శి రాజేందర్ ప్రసాద్,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాదాకృష్ణలు విజేతలను. కోచ్ లు బి .మల్లికార్జున్ ,జె.నాగరాజు ,గిరి ప్రసాద లను అభినందించారు . విజేతల వివరాలు ..కొత్తగూడెం కు చెందిన్న .కృతిక షాట్ పుట్ లో బంగారు పతకము ,భద్రచలం కు




చెందిన టి.అవంతిక బాల్ త్రో లో బంగారు పతకం ,బి.వృద్విక ,కిడ్స్ జవెలిన్ త్రో లో బంగారు పతకం ,బి.స్వాతి 300 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం గేలుపొందారని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కొత్తగూడెం, సత్తుపల్లిలో జాబ్‌మేళా నిర్వహించాలి

- సీఎండీకి వినతి పత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, జూన్ 1 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం జీ.కే. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పౌండ్ 3 ఏరియా నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ సీ.ఎమ్.ఎండి. శ్రీ ఎన్ బలరాం నాయక్, ఐ.ఆర్.ఎస్, వారితోపాటు డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ ఎల్.వి సూర్యనారాయణ, ప్రాజెక్ట్ ప్లానింగ్, డైరెక్టర్ (పా)శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి కొత్తగూడెం



మరియు సత్తుపల్లి ఏరియాలలో మెగా జాబ్ మేళా నిర్వహించాలని సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. ఎన్ బలరాం నాయక్,ఐ.ఆర్.ఎస్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య ఎండి సత్తార్ పాషా, సంగారావు, బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, విప్లవ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ నాగేశ్వరరావు, భరత్, నాయకులు వసంత్ కుమార్, రాజేంద్రప్రసాద్, రవీందర్, రాజేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, ఉమర్, భరత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో కొత్తగూడెం కరపత్ర ఆవిష్కరణ

కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:

రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కార్యాలయంలో ఈనెల 8వ తారీఖున ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్బు నందు జరిగే హలో మాల చలో కొత్తగూడెం కార్యక్రమం, మాలల మహా జాతర పేరిట నిర్వహించేటువంటి మాలల ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉభయ తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి డైనమిక్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు అందరూ ఐక్యమత్యంతో ఏకతాటిపై నడవాలని, ఆత్మీయ సమ్మేళనాల వలన బంధాలు బలపడతాయని మంచి కార్యక్రమమని,ఈ కార్యక్రమ



విజయవంతం చేయాలని రాష్ట్రంలో ఉన్న ప్రతి మాల కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చెన్నయ్య గారు, బూర్గుల.వెంకటేశ్వర్లు గారు, పూల. రవీందర్ గారు, కళ్యాణ్, దేవా, శ్యామ్, శ్రీకాంత్ తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి...

- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:




ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని,అలా కాకుండా సాంస్క ృతిక పోటీల్లో,క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి భవన్ లో రైసింగ్ స్టార్ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి సూపర్ డాన్స్ సీజన్ 2 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారని అన్నారు.ఇలా చేయడం వల్ల వారిలో దాగి ఉన్న కళలను బయటకు తీయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అలా కాకుండా ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి,వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు.డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు.ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు.కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 2వ సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్స్ కనకం ప్రవీణ్ కుమార్,సందెబోయిన సంపత్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. న్యాయనిర్ణేతలుగా రచ్చ మధు,కదారి వెంకట్,భద్రాచలం శ్యామ్ లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఎన్ ఆర్ ఫామ్ ల్యాండ్ అధినేత రామకృష్ణ,జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,కొప్పుల యశ్వంత్,మాజీ కౌన్సిలర్ రుక్మేందర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు

- అందరూ పాల్గొని ఉత్సవాలను విజయ వంతం చేయండి
- కామేపల్లి ఏవో బి.తారా దేవి



కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :

కామేపల్లి లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు ము స్తాబైయ్యాయి.రాష్ట్ర ఆవిర్భావ ఉత్స వాల ను పురస్కరించుకుని కన్నుల పండుగగా అంబరాన్నంటే రీతిలో ఉత్స వాలను సో మవారం నిర్వహించుటకు గాను కార్యాల యాలను ముస్తాబు చేశారు.ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్ల ను అధికార యంత్రాంగం ఆదివారమే పూర్తి చేసింది.కామేపల్లి మండల ప్రజా పరిషత్, తాహశీల్దార్ కార్యాలయం, పిహె చ్సి, రైతువేదిక, గ్రంథాలయంను అన్ని రంగాల్లో ముస్తాబుచేసి విద్యుత్ దీపాల తో ముంచెత్తారు.ఉత్స వాల్లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు,రాజకీయపక్షల నాయకులు, తెలంగాణ అభిమానులు, మేధావులు, విద్యార్థులు, యువజనులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని,త మ కృషికి ప్రతి ఒక్కరు చేయూత నివ్వాల ని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్,యంపి డీఓ జి.రవీందర్,ఏవో బి.తారాదేవి, డాక్ట ర్ జి.శిరీష, ఎస్సై బి.సాయికుమార్, లైబ్రే రియన్ ఎస్.లలిత కుమారి పిలుపు ని చ్చారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణ మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

- లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలి
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి



కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్స వాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 1 గంటకు ఇల్లందు సమీపం లోని బొజ్జా యిగూడెం వద్ద ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ లబ్ధిదారులకు గృహాల మం జూరు పత్రాలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేస్తారని మండల కాం గ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు.మండల పరిధిలోని లాల్యా తండా, మద్దులపల్లి, జగన్నాథ్ తండా, ముచ్చర్ల, సాతాని గూడెం,బాసిత్ నగర్, జోగ్గూడెం, ఊట్కూర్, టేకుల తం డా, పింజర మడుగు,రుక్కి తండా, గరిడే పల్లి,రామకృష్ణాపురం, పండితాపురం గ్రా మాల లబ్దిదారులకు మంజూరు పత్రాలు ను పంపిణీ చేస్తారని తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ శాఖ అధ్య క్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చే యాలని ఆయన కోరారు.

# కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే...

కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:

11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకుగాను పానుగంటి రాంబాబు (జనరల్ అసిస్టెంట్, జేవీఆర్ ఓసీ), జక్కుల గట్టయ్య (సాంప్లింగ్ మజ్దూర్, ఆర్‌సిహెచ్‌పి)లను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. వీరిలో పానుగంటి రాంబాబును తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియంలో జరుగు సెంట్రల్ ఫంక్షన్లో సీఎండీ చేతుల మీదుగా, జక్కుల గట్టయ్యను ప్రగతి వనం రుద్రంపూర్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతుల మీదుగా సన్మానం జరుగును.





# సహకారాధికారిగా ఖుర్షీద్ సేవలు అభినందనీయం...

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 1 – ప్రభాతవార్త:**

సహకార రంగంలో నిజాయితీగా అధికారిగా పనిచేసిన ఖుర్షీద్ సేవలు అభినందనీయమని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా సహకారి అధికారిగా భద్రాద్రి జిల్లాలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సయ్యద్ ఖుర్షీద్ అభినందన సభ జరిపారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన కృషి అభినందనీయుడు అన్నారు సహకార రంగానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్క ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకొని విధులు నిర్వహించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ అధ్యక్షులు అమరనేని రామారావు, టి.జి.ఎస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, ప్రస్తుత భద్రాద్రి జిల్లా సహకార అధికారి అవధానుల శ్రీనివాస్, రిటైర్డ్ డిసిఎం కే వెంకటేశ్వర్లు, సీతారాములు, రమేష్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సహకార సిబ్బంది సొసైటీ సిబ్బంది, ఖుర్షీద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సీపీఐ గ్రామశాఖ సమావేశం

## - నూతన కమిటీ ఏర్పాటు

**పాల్వంచ, జూన్ 1 – ప్రభాతవార్త:**




పాల్వంచ మండలం. సోములగూడెం సిపిఐ గ్రామ శాఖ మహాసభ మద్దుల వీర మోహనరావు అధ్యక్షతన జరిగినది . భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గ్రామ శాఖ మహాసభ నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాదం పాల్గొని మాట్లాడుతూ... కమ్యూనిస్టులు విశాల దృక్పథం కలిగి ఉంటారని. సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదని. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో 10 లక్షల ఎకరాలు భూస్వాముల భూములు పేదలకు పంచిపెట్టిందని. మన ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టి వ్యవసాయ కూలీలు రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఎర్రజెండా పార్టీ సిపిఐదని కొనియాడారు తర్వాత కాలంలో ఎత్తుగడల పేరుతో ఎర్రజెండా పార్టీలుగా కొన్ని సంస్థలు ఏర్పడినా ...అవి చివరకు ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని పేద ,మధ్యతరగతి ప్రజలుఅనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని వారి తరఫున పోరాడి సమస్యలు పరిష్కరించేందుకుసిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధి పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు డ్రైన్లు నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి అన్నారు ప్రజలకు కావాల్సిన మోలిక వసతులు కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. సభలో 11.మందితో నూతన శాఖ సభ్యులను ఎన్నుకొన్నారు.సోములగూడెం సిపిఐ శాఖ కార్యదర్శిగా బాలినేని లక్ష్మయ్య సహాయ కార్యదర్శిగా జమ్ముల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సభలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు. మాజీ ఎంపిటిసి మద్దులవీర మోహనరావు. వైయస్ గిరి ఎరుకల వెంకటేశ్వర్లు భూక్యా విజయ్ బాలినేని వీరన్న. జమ్ముల తేనె ప్రసాద్ పుప్పాల శ్రీనివాసరావు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త:**


జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల వారీగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ఉదయం 9.45 నిమిషములకు గంటలకు ప్రగతి మైదానంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ పతాక ఆవిష్కరణ పోలీసుల గౌరవ వందనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభబింభించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు చేసిన, చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై శకటాలను ప్రదర్శించబడతాయి అని తెలిపారు. అన్ని శాఖలు ఆ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు ఐదు నియోజకవర్గాలలో తెలంగాణ సాంప్రదయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధిపై సందేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలి..జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతీ మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు.ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు.






# ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు

## - పూజల్లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ, జూన్ 1 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం పరిధి కొత్త సూరారం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ముత్యాలమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ధ్వజస్తంభ ప్రతిష్టా,యంత్ర ప్రతిష్టా, మహోత్సవాలలో ఘనంగా నిర్వహించారు ఆదివారం నాలుగో రోజు ముత్యాలమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, సొసైటీ డైరెక్టర్ భూక్య కిషన్, చాపా ఎర్రయ్య, గుగులోతు రాందాస్, బానోత్ బీమా, వాంకుడోత్ దేవా, బానోతు వాలు, భూక్య రవీందర్, బానోత్ సాయి, బిచ్చు, మాలోత్ విజయ, కారం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ టౌన్, జూన్ 1 – ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం నాడు అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. జిల్లా నులమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. తమను చల్లంగా చూడాలని వేడుకున్నారు., అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# రెవిన్యూ గ్రామ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**- ఆగస్టు 15లోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు**

**- దళారులను, పైరవికారులను ఆశ్రయించవద్దు**

**- విలేకరుల సమావేశంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు**

**మధిర జూన్ 1 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి ఆరో వారి చట్టం మేరకు ఈ నెల మూడు నుండి 18 వరకు నిర్వహించనున్న గ్రామ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కోరారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రైతులు వారి భూముల సమస్యలపై ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో రైతు వేదికల్లో నిర్వహించే సదస్సులలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. భూ సరిహద్దు, విస్తీర్ణ మార్పులు, పేర్ల సవరణలు చేయించుకునేందుకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. సాదా బైనమాలకు సంబంధించి 2014 జూన్ 2కు ముందు భూమిని కొనుగోలు చేసి, 2020 అక్టోబర్ 12 నుంచి 2020 నవంబర్ 10 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి అభ్యర్థనలకు ఈ సదస్సుల్లో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అసైన్మెంట్ భూముల విషయంలో ప్రభుత్వం సవరించిన నిబంధనలు కనుగుణంగా యాజమాన్య హక్కుల కల్పనకు అవకాశం ఉందని తెలిపారు. రైతులు దరఖాస్తులు వారి వారి గ్రామపంచాయతీ కార్యాలయాల లో అందుబాటులో ఉంచడం జరిగిందని వాటికి దరఖాస్తుదారులైన రైతుల



పత్రాలను జత చేసి గ్రామసభల్లో అందజేయాలని కోరారు అలాగే అనివార్య కారణాలవల్ల గ్రామాలలో జరిగే గ్రామ సదస్సులలో దరఖాస్తులు చేయలేని వారు నేరుగా రెవిన్యూ కార్యాలయం లో వారు దరఖాస్తులను అందజేయవచ్చునని తెలిపారు. గ్రామ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను తక్షణమే ఆన్లైన్ చేయడం జరుగుతుందని వీటిపై విచారణ నిర్వహించి తగనగుణంగా పరిష్కారానికి ఆగస్టు 15లోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ రాంబాబు తెలిపారు రైతులు ఎవరు దళారులను బ్రోకర్లను పైరవీకారులను నమ్మవద్దని ఆయన కోరారు.

**రెవిన్యూ సదస్సుల వివరాలు:**

జూన్ 3న జలిముడి,మల్లారం.రొంపిమళ్ల. 4 న ఎండపల్లి, సిరిపురం 5న వంగవీడు,మునగాల 6 న ఆత్కూర్ , మాటూరు, 9 న నాగవరప్పాడు, సిద్దినేనిగూడెం, 10 న నక్కల గర్బు, దిగుడుపాడు, 11 న మధిర, ఇల్లుదు లపాడు. 12 న తొండల గోపవరం ,తోర్లపాడు 13 న అంబారుపేట, నిదానపురం. 16 న రాయపట్నం, ఇల్లూరు 17న చిలుకూరు, ఖమ్మంపాడు 18 న మడుపల్లి, దెందుకూరు. గ్రామాలలో గ్రామ రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

# నేడు, రేపు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన

**- పొంగులేటితో కలిసి భూభారతి సర్వే పనులను ప్రారంభించనున్న భట్టి**

**మధిర జూన్ 1 ప్రభాతవార్త :**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమ మంగళవారాల్లో మధిర నియోజకవర్గం లో పర్యటించనున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.



అనంతరం చింతకాని మండలం కు చేరుకొని రూ 25 కోట్ల అంచనా తో చింతకాని నుండి కొనిజర్ల వరకు రహదారి విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం భూమి పూజ చేయనున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు మధిర మండలం మార్టూరు గ్రామంలో నూతనంగా రూ.26.07 కోట్ల అంచనా తో నిర్మించనున్న 33/11 కేవి విద్యుత్ సబ్స్టేషన్కు భూమి పూజ చేయనున్నారు. అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. 3న మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామానికి చేరుకొని అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభిస్తారు. అనంతరం ములుగుమాడు నుండి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడి నుండి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయం వర్గాలు వివరాలు వెల్లడించారు.

# సీనియర్ నాయకుడు కాపుల శ్రీను మృతి

**-కన్నీరు కార్చిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



కాపుల శ్రీను ఫైల్ ఫోటో

భద్రాచలం పట్టణ సీనియర్ రాజకీయ నాయకుడు మరియు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అనుచరుడు కాపుల శ్రీను అనారోగ్య సమస్యల దృష్ట్యా ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ





శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆదివారం ఉదయం పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఆయన నివాసం వద్ద భౌతికకాయాన్ని ఉంచగా పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. భౌతికకాయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పూల మాల వేసి ఘననివాళులు అర్పించారు. కాపుల శ్రీనివాస్ భార్యను, కూతురును ఓదార్చే క్రమంలో తాను కూడా కంట తడి పెట్టుకున్నాడు. ఇటువంటి సమయంలో మనోధైర్యంగా ఉండాలని, అన్ని వేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అకస్మాత్తుగా శ్రీను మృతిచెందడం నమ్మసఖ్యంగా లేదని, శ్రీను లాంటి కార్యకర్త మృతిచెందడం తీరని లోటని అన్నారు.




# ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన "భరత్" పూర్వ విద్యార్థి

**- అభినందించిన డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి**



**మధిర జూన్ 1 ప్రభాతవార్త :**

పట్టణంలోని భరత్ విద్యానికేతన్ (ఈ టెక్నో) పూర్వ విద్యార్థి ఆలపాటి గోపీనాథ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్ ) గా ఎంపికయ్యారు. రామిరెడ్డిపల్లికి చెందిన గోపీనాథ్ ఓసి క్యాటగిరిలో 55 వ ర్యాంకు సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్కు ఎన్నికయ్యాడు. మధిర భరత్ విద్యానికేతన్ లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకు సాధించినందుకు భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి,కరెస్పాండంట్, శీలం విద్యాలత అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జె. కోటేశ్వరరావు, ఐఐటీ డీన్ కటికల రవీంద్ర రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

# మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రభాతవార్త ముదిగొండ:**



ముదిగొండ మండలంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అనంతరం కాపు సంఘ సభ్యులు మండల అధ్యక్షుడిగా చెరుకూరి ఉపేందర్,ఉపాధ్యక్షులు సాదినేని సత్య నారాయణ, యలమందల సాయి,కార్యదర్శిగా గొట్టెముక్కల ఉపేందర్, జాయింట్ సెక్రటరీ రాయపాటి సతీష్, ట్రెజరరీ వెంపటి రమేష్ ఎన్నికయ్యారు.ఈసీ మహిళలు వెంపటి లక్ష్మి, వంకత్తుల ఉమ, గొట్టె ముక్కల పద్మ, సలహాదారులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వెంపటి నాగేశ్వరరావు, మిట్టపల్లి తిరుమలయ్య, వెంపటి ఆదినారాయణ, వెంపటి శ్రీనివాస్, గంట కర్ణాకర్, గొట్టముక్కల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ...మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తోడ్పడుతామని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని చెప్పారు.

# సబ్ స్టేషన్ నిర్మాణ స్థల పరిశీలన

**మధిర జూన్ 1 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో మటూరు గ్రామంలో 26.07 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ శంఖు స్థాపన ఏర్పాటు పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పరిశీలించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ శ్రీనివాసరావు పుట్టా పుల్లారావు కొంగల ప్రసాద్ కొట్టే విజయలక్ష్మి కొట్టే వెంకట్రావమ్మ విధ్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంలో అన్యమత ప్రచారం

**-శేషవస్త్రాల విక్రయ కాంట్రాక్టర్‌పై ఈవోకు ఫిర్యాదు చేసిన భక్తులు**
**-విచారించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఈవో**
**-సదరు కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ**




భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఓ కాంట్రాక్టర్ అన్యమత ప్రచారంలో ఉన్న కవర్‌లలో శ్రీస్వామి వారి శేషవస్త్రాలను విక్రయిస్తుండడం పట్ల ఓ భక్తుడు అసహనం వ్యక్తం చేసి దేవస్థాన కార్యనిర్వహణాధికారికు ఫిర్యాదు చేశాడు. వివరాలలోకి వెళితే.... శ్రీస్వామి వారి శేషవస్త్రాలను భక్తులకు అమ్మేందుకు దేవస్థాన యంత్రాంగం టెండర్లను ఆహ్వానించగా హెచ్చుపాటదారుడిగా ఓ కాంట్రాక్టర్ పాడుకున్నాడు. దీంతో దేవస్థానం ఆవరణంలో శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయం పక్కన కౌంటర్‌ను ఏర్పాటు చేసి శ్రీస్వామి వారి శేషవస్త్రాలను అమ్ముతున్న క్రమంలో ఆ వస్త్రాలను క్రిస్టియన్ స్లోగన్ ఉన్న కవర్‌లో పెట్టి భక్తులకు విక్రయిస్తున్నాడు. ఆదివారం గుంటూరుకు జనార్ధన్ అనే భక్తుడు స్వామి వారి వస్త్రాలను కొనుగోలు చేయగా ఆ కవర్‌ను చూసి నిర్ఘాంతపోయాడు. కౌంటర్ వద్ద విక్రయిస్తున్న సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా .. విచారించి చర్యలు తీసుకుంటానని సదరు భక్తుడికి హామీ ఇచ్చారు.

విచారించిన దేవస్థాన యంత్రాంగం సదరు కాంట్రాక్టర్ వద్ద ఉన్న కవర్ల బండిల్స్‌ను పరిశీలించారు. కేవలం ఒక బండిల్లో 2 కవర్లు మాత్రమే అన్యమతంకు చెందినవి ఉన్నాయని, అవి స్క్రాప్‌లో తీసుకున్నవిగా గుర్తించి సదరు కాంట్రాక్టర్ ఉద్దేశ్యపూర్వకంగా కానీ, ఎవరి ఒత్తిడితో కానీ చేసినట్లుగా లేదని గమనించారు. వెంటనే కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్పందించి వారి వద్ద ఉన్న మొత్తం బండిల్స్‌ను సీజ్ చేసి సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకూడదని, రామభక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**
**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ



నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా అర్చకస్వాములు అమరవాది మధు, పొడిచేటి రామభద్రాచార్యులు .. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు.





**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిపిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు పైకి వచ్చిన ఆక్రమణదారులు

**దర్జాగా ఆర్ అండ్ బి స్థలం ఆక్రమణ**
**ఆర్ అండ్ బి గుర్తించిన పట్టించుకోని వైనం**

కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త



ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సర్కిల్ ఏర్పాటు చేయాల్సిన రహదారులు భవనాల శాఖ పట్టించుకోకపోవడంతో ఆర్ అండ్ బి స్థలాన్ని దర్జాగా ఆక్రమణదారులు ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఆక్రమణలకు గురైందని ఆర్ అండ్ బి శాఖ గుర్తించి తొలగించాలని బాణపు సూచిక గుర్తులు ఏర్పాటుచేసి సంవత్సరం దాటుతున్న ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్న దుస్థితి. వివరాల్లోకెళ్తే ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి మార్గం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రహదారికి ఇరువైపులా కబ్జాదారులు ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.



డ్రైనేజీ దాటి వ్యాపారులు ముందుకు రావడంతో ప్రజలు నిలబడేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద వందలాది మంది ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడికి వస్తూ ఉంటారు. దీంతో ప్రయాణికులు వేచి చూడటానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇకపోతే వందలాది ద్విచక్ర వాహనాలు లారీలు ఆర్టీసీ సర్వీసులకు ఈ రహదారి మార్గం ద్వారానే రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. కబ్జాదారులు ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించడంతో ఈ కూడలి వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ మార్గం వద్ద రోడ్డు ప్రమాదం జరగ ఒక బాలిక చనిపోయిన విషయం విధితమే. వాస్తవానికి మూడు ప్రధాన రహదారి మార్గాలు ఉండటంతో సర్కిల్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



దీనిని దృష్టిలో పెట్టుకుని సంవత్సరం క్రితం మీ అధికారులు రహదారికి ఇరువైపులా స్థలాన్ని గుర్తించి బాణపు గుర్తులు ఏర్పాటు చేశారు. నెలలు దాటుతున్న ఇప్పటివరకు ఆర్ అండ్ బి శాఖ పట్టించుకోకపోవడంతో కబ్జాదారులు మరింత ముందుకు వస్తున్నారు. ఆర్ అండ్ బి స్థలంలో వాహనదారులు నిలిపిన పలువురు వ్యాపారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కబ్జాకు గురైన ఆర్ అండ్ బి స్థలంలో ఏర్పాటుచేసిన వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కోయభాషలో ఐటిడిఏ ఆహ్వాన పత్రికలు

భద్రాచలం, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని వివిధ ప్రముఖులకు, వివిధ శాఖల అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఆహ్వాన పత్రికలు కోయ భాషలో తెలుగు లిపి ద్వారా ముద్రించి అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో జరిగే జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అంతరించి పోకుండా అలాగే భాషా సంస్కృతిని నేటి యువత అవగాహన కల్పించుకునే ఉద్దేశంతో కోయ భాషను ప్రత్యేకంగా గుర్తించడంతో పాటు మరింత దగ్గరగా గిరిజనుల చెంతకు చేరువ చేయడానికి మరియు నేటి తరం గిరిజన యువతి యువకులు అర్థం చేసుకోవడం కోసం కోయ భాషలో ముద్రించడం జరిగిందని అన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాక...

**- నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొననున్న విక్రమార్క**



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఖమ్మం లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వెల్లడిస్తారు. భట్టి విక్రమార్క ఆదివారం రాత్రికి ఖమ్మం చేరుకుంటారు. ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాదు నుండి బయలుదేరి రాత్రి 9:30 గంటలకు ఖమ్మం చేరుకుంటారు రాత్రికి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బస చేసి సోమవారం ఉదయాన్నే ఆయన ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొంటారు. ఆ తరువాత 11 .15 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆయన ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఉంటారు. రెండు 30 గంటలకు బయలుదేరి ఆయన చింతకాని చేరుకుంటారు, చింతకాని కొనిజర్ల మధ్య సింగిల్ రోడ్డు గా ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును డబల్ రోడ్డుగా మార్చే పనులకు శంకుస్థాపన చేస్తారు. చింతకాని నుండు సాయంత్రం 3:15 గంటలకు బయలుదేరి నాలుగు గంటలకు మార్కూరు చేరుకుంటారు. అక్కడ 33/11 సబ్స్టేషన్కు శంకుస్థాపన చేసి 4 .45 గంటలకు ఆయన మధిర చేరుకుంటారు. సోమవారం రాత్రికి మధిరలో బస చేసి, మూడవ తేదీ ఉదయం 10:30 గంటలకు ఎర్రుపాలెం మండలం ములుగుమాడు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన భూభారతి సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొంటారు . మధ్యాహ్నం ఒకటి ముప్పై గంటల వరకు అక్కడే ఉండి, సాయంత్రం ఐదు గంటలకు మధిర చేరుకొని అక్కడ నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారు.

## డాక్టర్ బుక్క సత్యనారాయణకు కళా రత్న అవార్డు

ఖమ్మం కల్చరల్ జూన్ 1 ప్రభాతవార్త:



ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణకు హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళారత్న అవార్డును అందజేశారు . ఆదివారం హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ డైరెక్టర్ శిరీష రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పోలీసు ఉన్నతాధికారి రామ్ దాస్ తేజావత్ నాయక్ హెల్త్ అడ్వైజర్ అను ప్రసాద్, సినీ నటుడు పృధ్వీ రాజు, సినీ ఆర్టిస్ట్ సునీత, ప్రేమ్ ప్రసాద్ సీరియల్ ఆర్టిస్ట్ నైనా చేతుల మీదుగా సత్యనారాయణ కళారత్న అవార్డును అందుకున్నారు. సాహిత్యంలోనూ సామాజిక సేవలను రాణిస్తున్న సత్యనారాయణకు కళారత్న పురస్కారం రావడం పట్ల పలువురు సాహిత్య వేత్తలు అభినందలు వ్యక్తం చేశారు.

## రోడ్డు విస్తరణలో భాగంగా బిల్డింగ్ కూల్చివేత

ఖమ్మం కార్పొరేషన్ జూన్ 1 ప్రభాతవార్త:

మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ ఆఫీస్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ కాంప్లెక్స్ భవనాన్ని మున్సిపల్ అధికారులు ఆదివారం తొలగించడం జరిగింది. పెరిగిన జనాభా దృశ్య వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడడంతో కమిషనర్ ఆదేశాల మేరకు తొలగింపు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు.



## దేవుని కారుణ్యంతో నిత్యం ప్రేరణ

**- దైవ కృపతో కరుణగిరి ఉత్సవాలు నిర్వహించే బాధ్యత లభించింది**

**- ముగ్గురు బిషప్‌లతో పనిచేసే అదృష్టం పొందాను**

**- కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూ వరప్రసాదరాజు**

ఖమ్మం కల్చరల్, జూన్ 1 ప్రభాతవార్త:



కరుణగిరినాధుని కారుణ్యంతో ప్రతి ఒక్కరూ నిత్యం గొప్ప ప్రేరణ కలిగి ఉంటున్నారని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూ వరప్రసాదరాజు తెలియజేశారు. ఆదివారం స్థానిక కరుణగిరి పుణ్యక్షేత్రంలో జరిగిన ఆత్మీయ బదిలీ వీడ్కోలులో ఫాదర్ మ్యాత్యూ వరప్రసాద్ రాజు తమ అనుభవాలను పంచుకున్నారు. 2018 నుంచి ఇప్పటివరకు 8 సార్లు కరుణగిరి ఉత్సవాలను నిర్వహించే బాధ్యత సువర్ణ అవకాశం తనకు లభించింది అన్నారు. ఈ కరుణగిరి ఉత్సవాలను విశ్వాసులందరి , మత గురువులందరి సమిష్టి కృషితో బాధ్యతలను నిర్వహించి దిగ్విజయం చేశామని తెలిపారు. ముగ్గురు బిషప్ లు రెవరెండ్ మైపన్ పాల్, రెవరెండ్ ఉడుముల బాల తో పాటు ప్రస్తుతం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ నాయకత్వంలో కరుణగిరి పుణ్యక్షేత్రంలో ప్రతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కరుణగిరి పుణ్యక్షేత్రం ఔన్నత్యాన్ని దశదిశల చాటేలా కరుణగిరి ఉత్సవాలను లక్షలాదిమంది విశ్వాసులతో కలిసి నిర్వహించడం దైవ కృపగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆత్మీయంగా అందిస్తున్న సహకారంతో ఇక ముందు కూడా అన్ని బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తామని తెలిపారు. ఆత్మీయ బదిలీ వీడ్కోలు సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన మత గురువులు ఫాదర్ మ్యాత్యూ వరప్రసాద్ రాజును జ్ఞాపికలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ దివ్య బలి పూజలో మత గురువులు ఫాదర్ దామాల సురేష్, ఫాదర్ కాకుమాను రాజు, ఫాదర్ బత్తుల జయరాజు, ఫాదర్ ఆంతోనీ, ఫాదర్ చార్లెస్, ఫాదర్ థామస్ , విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యేసుని ప్రేమ అమూల్యమైనది అనే పాటల సిడిని ఫాదర్ మ్యాత్యూ వరప్రసాదరాజు, మత గురువులు ఆవిష్కరించారు.




## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజావాణి రద్దు**

ఖమ్మం, జూన్ 1, ప్రభాత వార్త :

సోమవారం రోజున (జూన్2) రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో, సాయంత్రం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్ల దృష్ట్యా జూన్ 2న సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించుట లేదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఐలయ్యకు కళా రత్నం అవార్డు

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:



రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ప్రముఖ కవి రచయిత పంజాల ఐలయ్యకు హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళారత్న అవార్డును అందజేశారు . ఆదివారం హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ డైరెక్టర్ శిరీష రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పోలీసు ఉన్నతాధికారి రామ్ దాస్ తేజావత్ నాయక్, హెల్త్ అడ్వైజర్ అను ప్రసాద్, సినీ నటుడు పృద్వి రాజు, సినీ ఆర్టిస్ట్ సునీత, ప్రేమ్ ప్రసాద్ సీరియల్ ఆర్టిస్ట్ నైనా రుద్ర శ్రీనివాస్ చేతుల మీదుగా ఐలయ్య కళారత్న అవార్డును అందుకున్నారు. కళలు సాహిత్య సేవలో రాణిస్తున్న ఐలయ్యకు కళారత్న పురస్కారం రావడం పట్ల పలువురు కళాకారులు సాహిత్య వేత్తలు అభినందలు వ్యక్తం చేశారు.

## మన జీవి రామయ్య బాటలోనే... సింగారపు నారాయణ

**- సమాజాన్ని చైతన్య పరచడమే నా లక్ష్యం**

కార్పొరేషన్ జూన్ 1 ప్రభాతవార్త:




పద్మశ్రీ అవార్డు గ్రహీత వన జీవి రామయ్య ఇటీవల కాలంలో మరణించడంతో ఆయన సమకాలికుడు ఖమ్మం నగరంకు చెందిన సింగారపు నారాయణ వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని వెయ్యికి పైగా మొక్కలు నాటాడు . ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచి మొక్కలను పెంచడం అలవాటుగా ఉండేదని, ఎక్కడ విత్తనాలు కనబడిన వాటిని నాటి వృక్షాలుగా చేయడమే తన లక్ష్యమన్నారు. తాను నాటిన మొక్కలు నేటికీ ఫలాలు అందిస్తున్నాయని, భావితరాలకు మనం ఇచ్చేది ఆస్తులు కాదని, వృక్ష సంపదను ధర్మ సంపద అందించడమే తన లక్ష్యమన్నారు. తాను వరంగల్ జిల్లాలో పుట్టినప్పటికీ ఖమ్మం నగరంలోనే 18 ఏళ్లుగా సైకిల్ పై తిరుగుతూ తలకు వృక్షో రక్షతి రక్షితః కిరీటం ధరించి ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్తున్నట్లు సింగారపు నారాయణ ప్రభాతవార్త కు తెలిపారు. వనజీవి రామయ్య ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్తున్నట్లు నారాయణ తెలిపారు. నేడు సమాజంలో స్వార్థం బాగా పెరిగిందని, సమాజానికి మనం ఏం చేస్తున్నామని ప్రతి ఒక్కరు ప్రశ్నించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం కోసం ఏదో ఒకటి చేయాలని సూచించారు. తనవంతుగా సమాజాన్ని చైతన్య పరిచే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు నారాయణ తెలిపారు. వృక్ష సంపద పెంచి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు.

# గుంతలతో అధ్వాన్నంగా మారిన కేశనపల్లి-ఓడేడు రోడ్డు

**- శంకుస్థాపన చేసి రెండు నెలలైనా పనులు ప్రారంభించకపోవడం విచారకరం**

**- సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం**



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం కేశనపల్లి-ఓడేడు రోడ్డు గుంతలతో ఆధ్వాన్నంగా ఉందని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓడేడు-కేశనపల్లి మీదుగా మంథని వరకు ప్రధాన రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు, బస్సులు, లారీలు వెళ్తుంటాయని, ఇందులో ప్రయాణం చేసే వారు గుంతల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డుపై ఎర్ర మొరం పోయడం వల్ల వాహ నాల రాకపోకలతో దు మ్ము, దూళితో రోడ్డు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న దుకాణాల నిర్వహకులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. వర్షం వస్తే ఈ రోడ్డు అంతా బురదమయంగా మారడం, ఈ క్రమంలో ప్రయాణం చేసే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మార్గంలో రహదారి నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేసి రెండు నెలలు గడిచినా ఇంత వరకు రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడంలో అధికారుల నిర్లక్ష్యమా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి, ప్రజలకు, వాహనదారులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జగతి నవల ఆవిష్కర రచయితలకు సన్మానం

మంథని ప్రభాతవార్త:



ఉదయ సాహితి తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు రచయితలు, కవులు సమక్షంలో గౌరోజు అనుశ్రీ రచించిన జగతి ను ఆవిష్కరించారు. ఆదివారం గోదావరిఖని గణేష్ ఫంక్షన్ లో నిర్వహించిన సాహితీ కార్యక్రమంలో ఉదయ సాహితీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం సేనాధిపతి, ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి లు సమక్షంలో జగతి నవలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు కవులను రచయిత్రీ లను ఉదయ సాహిత్య సంస్థ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు గౌరోజు అనుశ్రీ, కోమురోజు మాధవి తో పాటు పలువురు కవులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సూచించారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష య్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని, అదేవిధంగా పట్టణ ప్రాంతంలోని పేద, విద్యార్థులకు ఫీజులు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా నాణ్యమైన విద్య అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని స్కూల్ మేనేజ్మెంట్ ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోగిళ్ళ మల్లయ్య, మస్రత్, కార్యకర్తలు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గెట్ టు గెదర్

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానం లో ప్రతి రోజు ఉదయం వాకింగ్ చేసి వారు ఆదివారం స్థానిక ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్ లో కుటుంబ సభ్యులతో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒడ్నల శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యుడు అవధాని మోహన్ శర్మ కాలేశ్వరం దేవస్థానం చైర్మన్‌గా నియమితులై సరస్వతి పుష్కరాలు విజయవంతం చేసినందుకు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొము రవెల్లి విజయకుమార్, ఏం ఎస్ రెడ్డి, స్వామి తో పాటు పలువురు పాల్గొ న్నారు.

## దుర్గానగర్‌లో ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని గాంధీనగర్‌లో గల గీతాంజలి హైస్కూల్ 2003-2004లో 10వ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక మార్కండేయ కాలనీ దుర్గా నగర్‌లోని లక్ష్మీ శ్రీ ప్రసన్న కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపా ధ్యాయుని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ స్థల పరిశీలన

మధిర జూన్ 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో మటూరు గ్రామంలో 26.07 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ శంఖు స్థాపన ఏర్పాటు పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పరిశీలించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కొట్టే విజయలక్ష్మి శ్రీ కొట్టే వెంకట్రావమ్మ విధ్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ సినీ, జబర్దస్త్ కళాకారుల ప్రదర్శనలు, డాక్టర్ దయాకర్ స్వామి మిమిక్రీ ప్రదర్శన, స్థానిక కళాకారులచే చక్కని నృత్యప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్తమ ఉద్యోగులకు సన్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, మణుగూరు మండల, పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ఆవిర్భావ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## ఈనెల 2న వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

**- మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 ః

స్వరాష్ట్ర సాధనలో సింగరేణి ఉద్యోగులు పాత్ర కీలక పాత్ర పోషించారని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న సింగరేణి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించాలని మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సకలజనుల సమ్మెతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య పాత్ర పోషించిన యావత్‌సింగరేణి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని కోరారు.

## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1ః





సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తూ పనిలో ఎంతో నిబద్దత, నైపుణ్యత చూపుతూ అంకిత భావంతో పనిచేస్తున్న ఇద్దరిని ఉత్తమ, అత్యుత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ ఆదివారం తెలిపారు. పీకేఓసీలో మేనేజర్‌గా పనిచేస్తున్న కె. సురేష్‌కుమార్‌ను అత్యుత్తమ ఉద్యోగిగా, మణుగూరు ఓసీలో హెడ్‌ఓవర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మోసెస్ డ్యాంజెల్‌ను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో వీరిని ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఉద్యోగిగా ఎంపికైన కె. సురేష్‌కుమార్‌నును కొత్తగూడెం కార్పోరేట్ సెంట్రల్ ఫంక్షన్‌లో సన్మానించడం జరుగుతుందని, ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన మోసెస్ డ్యాంజెల్‌ను మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం వేడుకలలో సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ కార్మికుల సమస్యలపై లేదు: టియుసిఐ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, ఆఫీస్ బేరర్ల సమావేశం, ఆదివారం ఎల్లన్న భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, సింగరేణి అటు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుదలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 18 నెలలు దాటిన, కనీస వేతనాల జీవోను అమలు చేయడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచుతానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వారి జీతాలపై కనీసం నోరు మెదపటం లేదన్నారు. పట్టణాలకు దీటుగా ఈరోజు గ్రామపంచాయతీలలో రోజుకు 300 ఇచ్చి పొద్దుందాక పని చేయించుకుంటున్నారని అన్నారు. ఈ వేతనాలతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంవల్ల నిత్యవసర వస్తువులు కొనుక్కోలేకపోతున్నారని దీని మూలాన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కార్మికుల ఎడల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నాడు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత అందాల పోటీలు పెట్టి అప్పులు చేసి వజ్రాల కిరీటాలు బహుమతులు ఇస్తూ మురిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మికుల వేతనాల పెంపుదలపై నిర్ణయం తీసుకోకపోతే కార్మికులు ఉద్యమాలకు సిద్ధమవుతారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ వై గోపాలరావు సహాయ కార్యదర్శి రూప భాస్కర్ పి సతీష్ కోశాధికారి పాయం వెంకన్న పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో 87 శాతం బొగ్గు ఉత్పత్తి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

ల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక సమీక్షా సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. మే2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.10 లక్షల టన్నులకు గాను 2.71 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 87 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.57 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.42 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.54, ఇల్లందు ఏరియాలో మొత్తం 2.54 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం చేశామన్నారు. మే నెలలో 41 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 6.20 లక్షల టన్నులకు గాను 5.27 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 85 సాధించినట్లు తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన



సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# రామగుండం కమిషనరేట్‌లో ఏడుగురికి ఉత్తమ సేవా పతకాలు

## - పెద్దపల్లి డిసిపికి తెలంగాణ పోలీసు సేవా పతకం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సం దర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల డివిజన్‌లకు చెందిన అధికారులు, సిబ్బంది 07 గురికి ఉత్తమ సేవ, సేవ పతకాలను ప్రకటించింది. తెలంగాణ స్టేట్ పోలీస్ మహోన్నత సేవా పతకంకు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ బి.శ్రీనివాస్ రావు ఎంపిక కాగా, తెలంగాణ స్టేట్ పోలీస్ సేవా పతకంకు పెద్దపల్లి జోన్ డిసిపి పి.కరుణాకర్, బెల్లంపల్లి సిఎఆర్ ఎసిపి సిహెచ్.ప్రతాప్ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.సహదేవ్ సింగ్, గోదావరిఖని టూటౌన్ ఎఎస్ఐ ఎస్.సుధాకర్, రామగుండం ట్రాఫిక్ ఎఎస్ఐ వి.మల్లేశం, గోదావరిఖని వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్స్ (వర్టికల్స్) ఎం.సత్య పతకాలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఉత్తమ సేవా పథకంకు ఆర్ ఎస్ఐ ఆర్.శ్రీహరి, ఎఆర్ ఎస్ఐ

# పోలీస్ పతకాలను అందుకోనున జిల్లా పోలీసులు

## - పోలీస్ పతకాలకు ఎంపిక అయినవారిని అభినందించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం



అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజా యితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి గారు ఆకాంక్షి ంచారు.

### ఉత్తమ సేవా పథకం

టిఆర్ఎస్ఐ । రామస్వామి (డి ఎ)డిస్టిక్ ఆర్మ్డ్ రిజర్వ్ జగిత్యా. ఏఎస్ఐ శ్రీనివాస్ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్(ఎస్ బి) జగిత్యాలసేవా పథకం. ఎం డీ జమీల్ అహ్మద్, ఏ ఏ స్ ఐ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ గిను 6న రసింహారెడ్డి, ఎ ఎస్ ఐమెట్ పల్లి ఎస్ బిక్షపతి, ఎ ఎస్ ఐ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఏం సత్తయ్య, ఏఎస్ఐ కోరుట్ల ఎస్.శ్రీనివాస్, ఏ ఆర్ ఎస్ ఐ డి ఆర్ ఏలో 9 జగిత్యా.ఎం.మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్యాల. నాయక్, హెడ్ కానిస్టేబుల్ కథలాపూర్ డి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ కథలాపూర్ జి.రవి, హెడ్ కానిస్టేబుల్ మల్యాల మహమ్మద్ ఇలియాస్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ మేడిపల్లి ఎస్.నాగన్న, ఆ వాహెడ్ కానిస్టేబుల్ జగిత్యాల బి.మల్లారెడ్డి, ఏ ఆర్5హెడ్ కానిస్టేబుల్ డి అర్ ఈ జగిత్యాల కే రాజమోళి, హెడ్ కానిస్టేబుల్ గొల్లపల్లి ఎస్.తనోబా, హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీంపట్నం . బి. ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ మెట్‌పల్లి.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## - ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కొరకు కార్మికుల శ్రమను మరింత దోచిపెట్టినందుకు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమైందని అన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు, సామాజిక భద్రత, చట్టబద్ధ హక్కులు కల్పించాలని, కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈడిమాండ్ల పరిష్కారం కోసం జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు పిలుపునిస్తుందని అన్నారు. ఈసమావేశంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి. రాసుద్దీన్, ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు, డి.ప్రసాద్, నాయకులు కొప్పుల శ్రీనివాస్, యాసారపు వెంకన్న, గడ్డం నాగేష్, మంకెన వెంకటేశ్వర్లు, కే.వాసు, ఆదెర్ల అంజయ్య, రావూరి ఉపేందర్ రావు, తొగర సామేల్, రామిశెట్టి నరసింహారావు, ఎనగంటి రమేష్, ఏ.మంగీలాల్, కూరాకుల నరసింహారావు, డి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ఆదివారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి మరియు ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు. ఉండం బ్రహ్మం (అడిషనల్ మేనేజర్ )- కె..ఓ.సి (ఏరియా ఉత్తమ అధికారి) వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సెంట్రల్ ఫంక్షన్ లో సన్మానము చేయబడును. షేక్ అలియాజ్గర్ హెడ్ ఓవర్ మ్యాన్ జె.కె.5.ఓ.సి. (ఉత్తమ ఉద్యోగి) ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక బ్లాక్ డైమండ్ స్టేడియం నందు నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య గారి చేతుల మీదుగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందచేస్తారు. కావున ఉద్యోగులంత వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని తెలియజేశారు.

# పామాయిల్ కూలీలకు తీపి కబురు చెప్పిన మంత్రి తుమ్మల

- పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్‌కు 50శాతం రాయతీ
- హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి తుమ్మల

**దమ్మపేట, జూన్ 1 ప్రభాతవార్త:**

పామాయిల్ కూలీలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీపి కబురు అందించారు. దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం కూలీలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ



సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ


**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని లింగయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. లింగయ్య చిత్ర పటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, నాయకులు బియ్యాన్ని రాజు తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న దంపతులు

**ముత్తారం, ప్రభాతవార్త:**



పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 2018లో మంథనిలో పేదింటి ఆడబిడ్డలకు సంప్రదాయ పద్ధతిలో జరిపిన సామూహిక వివాహాల్లో ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన పందుల కోమలత దేవేందర్‌ల వివాహం జరిగింది. ఆదివారం ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను వారు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తల్లిదండ్రులు లేకపోయిన మేనమామలా ముందుండి పెండ్లి చేశారని, తాము పిల్లాపాపలతో చల్లగా ఉన్నామని, ఇలానే పుట్ట మధూకర్ చల్లని దీవెనలు తమపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, నాయకులు బియ్యాన్ని రాజు తదితరులున్నారు.

## మంథని నుండి జమ్మికుంటకు బస్సు పునరుద్ధరణ

**మంథని ప్రభాతవార్త:**

మంథని నుండి జమ్మి కుంటకు ఆర్టీసీ బస్సు ను ఆదివారం నుండి తిరిగి పున ప్రారంభం చేసినట్లు మంథని డిఎం శ్రావణ్ కుమార్ తెలిపాడు. ఈ బస్ ప్రతిరోజు మంథని నుండి బయలుదేరి వయా ముత్తారం ,కాల్వ శ్రీరాంపూర్, జమ్మికుంట మీదుగా హుజురాబాద్ వరకు రెండు ట్రిప్పులు నడపబడును. మొదటి ట్రిప్పు ఉదయం 6. 15 ని.లకు బయలుదేరి ఓడేడులో 7 గంటలకు ఉండును. అలాగే రెండో ట్రిప్పు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరీ ఓదేడు లో 2.40 ని. లకు ఉండును. అలాగే హుజురాబాద్ నుండి మొదటి ట్రిప్పు ఉదయం 10 గంటలకు రెండవ ట్రిప్పు 5.40 నిమిషాలకు నడుస్తుందని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు ఉపయోగించు కోవాలని అయన కోరారు.

## మోటర్ వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**దమ్మపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త :**



తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం హరిబాబు పామాయిల్ తోటలో గౌరవాధ్యక్షులు కిరణ్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎస్కే. మస్తాన్, ఉపాధ్యక్షులుగా ఆర్ .లోకేష్, కార్యదర్శులుగా ఆర్. నవీన్, వై. మణికంఠ, కోశాధికారిగా ఎన్ .పాండు, సలహాదారిగా ఎస్కే. రహీం, శ్రీనివాస చార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మోటార్ వర్కర్స్ యూనియన్ సమస్యలను ప్రస్తుత ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తామని, యూనియన్ ఆఫీస్ స్థలం కొరకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రిపదవి కోసం ప్రత్యేక పూజలు



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి వరించాలని మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు,నాయకులు కొండ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈసందర్భంగా నాయకులు కోరం నవీన్ అరచేతిలో కర్పూరం వెలిగించి స్వామివారికి హారతి ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి,నాయకులు ఇల్లెందుల రాజు,పుప్పాల గంగాధర్,నల్ల భూమేష్,ఇట్టేడి రవి,ఎండి ఉస్మాన్,గొర్రె అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల సందడి

**అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:**




మండలంలోని పలు ఆలయాలు ఆదివారం భక్తులు సందడిచేశారు. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వన దుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయాలలో ఆదివారం అనేక మంది భక్తులు పూజా కార్యక్రమాలను, మొక్కుబడులను నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయంలో ఉదయం నుండి భక్తులు వివిధ ప్రాంతాల నుండి అశ్వారావుపేట మండలంలోని అనేక గ్రామాలతో పాటు దమ్మపేట, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల ప్రజలు పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అదే విధంగా జిల్లా సరిహద్దు ప్రాంతంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్నటువంటి గుబ్బలమంగమ్మ తల్లి ఆలయంలో భక్తులు సందడి చేశారు. సుదూర ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు వివిధ వాహనాల్లో వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ మొక్కుబడులను చెల్లించుకొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ పిలుపు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:**

ఎన్నో దశాబ్దాల కల నెరవేరిన వేళ నేడు అనగా సోమవారం జరుపుకునే మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వంను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా స్థానిక రింగ్ రోడ్ సెంటర్ నందు గల తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఉదయం 8.30 నిమిషాలకి బిఆర్ఎస్ పార్టీ జెండా, జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు, నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు పాల్గొననున్నారని కావున అశ్వారావుపేట మున్సి పాలిటీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సుమనశ్రీ కథకు ప్రశంసాపత్రం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె సుమనశ్రీ కి కథా పఠనంలో ప్రశంసాప్రతం లభించింది. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాలంలో శనివారం రాత్రి నిర్వహించిన బాలకథా సమ్మేళనంలో పాల్గొని తాను వ్రాసి చదివిన ్గెలుపు అనే కథకు నిర్వాహకులు ప్రశంసాపత్రాన్ని పంపారు. కథా ్శైలి, పఠన విధానం చక్కగా ఉందని నిర్వాహకులు ,సమన్వయకర్తలు ప్రశంసించారు. ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు వేసవి శిబిరంలో ఈ విద్యార్థినికి శిక్షణ ఇచ్చి కథ వ్రాయించారు. సుమనశ్రీకి ప్రశంసలు లభించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# బొగ్గుల వెంకటరామిరెడ్డిను ఆదర్శంగా తీసుకోండి

## - గృహ నిర్మాణంతో పాటు సంఘం కోసం చేసిన కృషి అమోఘం

వైరా, జూన్ 01, ప్రభాతవార్త



గృహ నిర్మాణశాఖలో 41 సంవత్సరాల పాటు పనిచేసి, పదవీ విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డిను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు కొనియాడారు. కళ్యాణ మండపంలో ఆ సంఘం జిల్లా నాయకులు కొండా వెంకన్న పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు మాళోత్ రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ళ క్రితం తెలుగుదేశం



హయాంలో బలహీన వర్గాలకు పక్కా ఇంటికి ప్రభుత్వం రూ. 20 వేలు మంజూరు చేయగా అప్పట్లోనే వెంకట్రామిరెడ్డి లబ్దిదారుడికి పైసా ఖర్చు కాకుండా వచ్చిన నిధులతోనే ఇళ్ళు పూర్తి చేసి అప్పగించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని కొనియాడారు. వెంకట్రామిరెడ్డి గృహ నిర్మాణ శాఖతో పాటు ఉద్యోగుల సంక్షేమం కూడా పాటుపడ్డారని ఓ దశలో ఉద్యోగులను రెగ్యులర్ చేయడం కోసం ఆమరణ నిరాహారదీక్షకు కూడా చేశారని గుర్తు చేశారు. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితుల్లో గృహ నిర్మాణశాఖకు గడ్డు కాలం రాగా ప్రస్తుత ప్రభుత్వం ఐదు లక్షలు ఇంటికి మంజూరు చేసినా లబ్దిదారుడు అప్పులు పాలు కావాల్సిందేనన్నారు. సన్మాన గ్రహిత బొగ్గుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలతో పాటు నాయకుల సహకారం వల్లే తనకు గుర్తింపు వచ్చిందని, తాను కూడా సాధారణ కుటుంబం నుండి ఉద్యోగంలో చేరానని ప్రతి ఉద్యోగి కూడా జవాబుదారీగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఏఈలు జేఎస్ఎన్మూర్తి, కట్టా రాము, వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యులు, మేనేజర్ యుగంధర్‌రెడ్డి, డిఎం సైదారెడ్డి, డి. బాబు, చింతనిప్పు రాంబాబు, ఎండి. బహదూర్, కె. సురేందర్‌రెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త :



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యద్శి షేక్ బషీరుద్దీన్ కోరారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య యాత్ర మూడో రోజు కుర్నవల్లి, కేశవాపురం, తల్లాడ, అన్నారుగూడెం, నరసింహారావుపేటలలో సాగింది. ఈ సందర్భంగా యాత్రకి ఆయా గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారం లాంటి యువత మొత్తం సక్రకమైన దారిలో నడవకుండా పాలకులు పట్టించుకోకుండా ఎటు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, ఉద్యోగం లేక ఉపాధి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణం ప్రభుత్వాలు స్పందించి యువత సమస్యలు పరిష్కరించాలని కోరారు. సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన జరిగినఈ యాత్రకు ఈ సభలో శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, గాయం తిరుపతిరావు, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, కృష్ణయ్య, పులి వెంకట నర్సయ్య, చల్లా నాగేశ్వరరావు సంఘీబావం ప్రకటించారు. ఈ యాత్రలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, రాష్ట్ర కమిటి సభ్యులు చింతల రమేష్, శీలం వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు మధు, గుమ్మా ముత్తారావు, గడ్డం విజయ్, యాత్ర బృందం సభ్యులు యర్రా సాయికుమార్, రావుల పాటి నాగరాజు, సైతులు, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య పరిష్కారానికై రాజీ లేని పోరాటం

## - లక్ష్య సాధనకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

## - గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య, దండా లింగయ్య పిలుపు

కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:




గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఆదివారం జరిగిం ది. ఈ సమావేశానికి గ్రామీణ పేదల సం ఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రామచంద్రయ్య అధ్యక్షత వహించగా, గ్రా మీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీర్)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య, యు సి సి ఆర్ ఐ (ఎంఎల్ ) పార్టీ నాయకులు పో లెబోయిన ముత్తయ్య పాల్గొని మాట్లాడు తూ ముందుగా భారత విప్లవ ఉద్యమ నిర్మాత దేవులపల్లి వెంకటేశ్వరరావు 108వ, జయంతి సందర్భంగా విప్లవ అభి నందనలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత ఉద్యమ పరిస్థితి, తీసుకోవలసిన చర్యలపై, ఉద్యమ విస్తరణ, నిర్మాణం, స్థా నిక నాయకత్వం ఏర్పాటు తదితర అం శాలను సమగ్రంగా చర్చించారు. పలు ప్రాం తాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మోలికమైన భూ సమస్య పరిష్కారం కావాలని, భూ సమస్యల పరి ష్కారానికి సంఘం కేంద్ర నినాదమైన భూస్వామ్య విధానం రద్దు, దున్నే వానికే భూమి కావాలని, వ్యవసాయ విప్లవ కార్య క్రమాన్ని అమలు కొరకు కార్యకర్తలు పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సం దర్భంగా వివిధ మండలాల నుండి హాజ రైన కార్యకర్తలు వారివారి ఉద్యమ నివేది కలను వివరించారు, భవిష్యత్ కార్యక్రమా న్ని రూపొందించారు. ఈ కార్య క్రమంలో గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి జిల్లాల కార్య వర్గ సభ్యులు వివిధ మండలా ల నుండి అనేకమంది కార్యకర్త లు పాల్గొనగా, నవోదయ సాం స్క ృతిక సంస్థ కళాకారులు విప్లవ గేయాలను ఆలపించి కార్యకర్తలను ఉత్తేజపరిచారు.

# భూ భారతితో సమస్యలు పరిష్కారం

## - భూ వివాదాల పరిష్కారమే లక్ష్యంగా సమావేశాలు

## - 3 నుండి 18 వరకు మండల సమావేశాలు

## - రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## - మండల తహసిల్దార్ ఎస్.సంపత్ కుమార్

కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త:



ధరణి స్థానంలో తెలంగాణలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ సర్కార్ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, జూన్ 3 నుండి మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సు లు ప్రారంభం కానున్నాయని మండల తహసిల్దార్ ఎస్ .సంపత్ కుమార్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూరెండు టీమ్లుగా ఏర్పడి 3వ తేదిన సింగరేణి, విశ్వనాథపల్లి, గిద్దవారిగూడెం, వెంకిట్యాతండా, 4వ తేదిన విశ్వనాథపల్లి, భజ్యాతండా, కోమట్లగూడెం, కొమ్ముగూడెం, 5వతేదిన గాదెపాడు, మాణిక్యారం, సూర్యతండా, అప్పాయిగూడెం, 6వతేదిన పేరుపల్లి, రావోజీతండా, మొట్లగూడెం, ఎర్రబోడు, 9వ తేదిన గుంపెళ్లగూడెం, కొత్తతండా, చీమలపాడు, నానునగరండా, 10వతేదిన మాదారం, మంగళితండా, గేటురేలకాయలపల్లి, బోటితండా, 11వ తేదిన కొత్తకమలాపురం, పాతకమలాపురం, జైత్రాంతండా, రేలకాయలపల్లి లలో సదస్సు లు నిర్వహిస్తామన్నారు. 12వ తేదిన గేటుకారేపల్లి, గంగారంతండా, పాటిమీదుగుంపు, బాజుమల్లాయిగూడెం, 13వతేదిన దుబ్బతండా, రేగులగూడెం, తొడితలగూడెం, టేకులగూడెం, 16వతేదిన చిన్నమడెంపల్లి, సీతారాంపురం, 17న పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, 18న భాగ్యనగర్ తండా, గుట్టకిందగుంపు జరపతలపెట్టినట్లు తెలిపారు. రైతులు ఈ సదస్సు లో తమ సమస్యలపై దరఖాస్తులు ఇస్తే వాటిని పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. .ఈ సమావేశాలతో ధరణి పోర్టల్ కారణంగా తలెత్తిన భూ వివాదాలను పరిష్కరించడం లక్ష్యంగా సమావేశాలు జరుగుతాయని, రైతులు న్యాయస్థానాలకు వెళ్లకుండా, రెవెన్యూ భూసంబంధిత సమస్యలను తమ వద్దే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో ఈ సమావేశాల్లో పాల్గొని, తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

# వాహన తనిఖీల్లో జాగ్రత్తలు పాటించండి

## - గ్రామాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు స్టేషన్‌కు రావాలి

## - సమీక్షా సమావేశంలో ఎస్సై




తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త :

మండల ప్రజలతో పోలీస్‌లు జవాబుదారీగా వ్యవహరించాలని, ప్రధానంగా జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు వేరే స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది సమాచారం ఇచ్చినప్పుడు సమన్వయంతో ముందుకు సాగాలని మూడు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎన్. వెంకట కృష్ణ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను అట్టడుగునుంచే వచ్చానని, గ్రామాల్లో ఏం జరుగుతోందో తనకు తెలుసునని, సిబ్బంది గ్రామాల్లోని విషయాలో తనకు తెలియదని జిమ్మిక్కులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న సంఘటనలు ఎప్పటికప్పుడు స్టేషన్‌కు సమాచారమొచ్చేలా సిబ్బంది చొరవ చూపాలని కోరారు. ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ శాఖల్లో పనిచేసే పోలీస్ సిబ్బంది కూడా జవాబుదారీగా ఉంటారని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేస్తే స్టేషన్‌కు గుర్తింపు వస్తుందని, ప్రధానంగా వాహనాలు తనిఖీ సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల గౌరవంగా మెలగాలని హితబోధ చేశారు. గతంలో ఈ విధంగా సమీక్షలు జరిపిన దాఖలాలే లేకపోగా ఎస్సై భవిష్యత్తులో జరిపే సమీక్షలపై సిబ్బంది వ్యవహార శైలి ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

# తులసమ్మకు నివాళులర్పించిన మండల నాయకులు

కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త:



వైరా నియోజవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అత్త వద్దే తులసమ్మ సంవత్సరిక సందర్భంగా ఆదివారం చిత్రపటానికి మండల నేతలు పాల్గొని ఘనంగా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు బాణోత్ దేవులా నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ,సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, తాతా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కోటమర్తికి యువ సేవా సమితి చేయూత...

**- సీఐ చేతుల మీదగా కుటుంబీకులకు 28, వేలు సహాయం అందజేత...**

*సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త :*



సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కందుకూరి గ్రామానికి చెందిన కోటమర్తి హద్విత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న యువసేవ సమితి సభ్యులు దాతల సహకారంతో యువసేవ సమితి సభ్యులు సేకరించిన ఆర్థిక సహాయాన్ని రూ 28,020రూపాయ లుసత్తుపల్లి పట్టణ సీఐ కిరణ్ చేతుల మీదుగా ఆదివారం తండ్రికి అందించడం జరిగింది. కందుకూరు గ్రామానికి చెందిన కోటమర్తి అద్వితత అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉంటే సర్జరీ చేయడం కోసం వారు యువ సేవాసమితి ఇంచార్జ ఖమ్మంపాటి రామకృష్ణ సంప్రదించి వారి ద్వారా దాతల సహకారంతో28, 020 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు సీఐ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి సీఐ కిరణ్ మాట్లాడుతూ యువసేవ సమితి యువకులు అనేక కార్యక్రమాలు నిర్వహించడం యువతకు స్ఫూర్తి, ప్రతి ఒక్కళ్ళు సమాజ సేవలో వచ్చినంత సహాయం చేస్తూ మనో సంతోషంగా ఉంటూ మనతో ఉన్న వారిని సంతోషంగా ఉంచాలని ఆపదలో ఉన్న వారికి సహాయంఅందించే వారే దేవుడని అన్నారు . భవిష్యత్తులో యువసేవ సమితి అనేక కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను సీఐ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు, యువసేన సమితి సత్తుపల్లి ఇంచార్జ తన్నీరు మురళి, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ ఖమ్మంపాటి రామకృష్ణ, కళ్యాణ్ ఖమ్మంపాటి కాంతా రావు యువసేవ సమితి డైరెక్టర్ నుంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ గా పదవి విరమణ పొందిన బొగ్గుల రామిరెడ్డికి సన్మానం



*కల్లూరు, జూన్ 01, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ జనరల్ సెక్రెటరీ, గృహ నిర్మాణ శాఖ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొగ్గుల రామిరెడ్డి హౌసింగ్ ఏఈ గా గత 41 సంవత్సరాలు సుదీర్ఘ సేవలందించి పదవి విరమణ పొందిన సందర్భంగా వైరా లోని కమ్మ వారి కళ్యాణ మండపం లో జరిగిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం లో కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ పాల్గొని సన్మాన గ్రహీత బొగ్గుల రామిరెడ్డి నీ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి శేషజీవితం ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో వర్థిల్లాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతలపూడి బారిస్టర్, పుసునూరి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు బొగ్గుల బస్విరెడ్డి, బొగ్గుల కృష్ణారెడ్డి, ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన దేశం గ్రామ శాఖ అధ్యక్షులు

*వేంసూర్,జూన్ 1, ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకుడు కేతినేని హరీష్ సూచనల మేరకు వేంసూరు మండలంలో ని పలు గ్రామపంచాయతీలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొంతు భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ దిగువ తెలిపిన వారిని గ్రామ శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మానించడం అయినది. కేజీ మల్లెల, కుంచపర్తి, శంభునిగూడెం, జయలక్ష్మీపురం, చిన్న మల్లెల గ్రామ శాఖ లకు ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. కారుమంచి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు రావి వీరబాబు, నల్లమోతు మాధవరావు, తొండపు నరసింహారావు ఆయా గ్రామాల అధ్యక్షులుగా తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు సమక్షంలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోరంపూడి చంద్రశేఖర్, మురళి రెడ్డి, సుబ్బారావు రవి, నాని తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*వేంసూర్, జూన్ 1, ప్రభాతవార్త:*



వేంసూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం రోజు, 20032004 పూర్వ విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను తమ మిత్రులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2003 2004, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అయినటువంటి శాంత కుమారి, కేశవరెడ్డి, రామ్మోహన్ రావు, లక్ష్మయ్య బాబు, ప్రస్తుత స్కూలు ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు బి. కె. నరసింహారావు పాల్గొనడం జరిగింది. పూర్వ విద్యార్థులు బూరుగు శాంతి, జయకర్, కంచర్ల రవి, సత్యనారాయణ, రాజేష్, గోపి, రాజశేఖర్, రాంబాబు, పుల్లారావు, దుర్గారావు, జానీ, సుజాత, సునీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలోడ్రైనేజీ లేక ప్రజలు అవస్థలు

*కల్లూరు, జూన్ 01 ప్రభాతవార్త :*

కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఎస్ సి కాలనీలో సీసీ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ లేక వర్షపు నీరు మురికినీరు బయటికి పోక నీరు నిల్వ ఉండటం వలన ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా వర్షాకాలం లో వర్షపునీరు ప్రవహించనందున ఎస్సీ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. బయటకు నీరు పోనందున గృహాలలోకి నీరు చేరుతుండటంతో నివసించడానికి అవకాశం లేకుండా పోతుంది. దీని వలన గృహాల చుట్టూ దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇదే విధంగా కొన్ని రోజులు ఉంటే జ్వరాలు బారిన పడే అవకాశం ఉందని పరిసరాల పరిశుభ్రత లేనందున మంచాన బారిన పడే అవకాశం ఉందని వారు తెలుపుతున్నారు. గ్రామంలో ఎస్ సి కాలనీలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా డ్రైనేజీ సరిగ్గా లేని మాట వాస్తవమే నీటిని బయటికి పంపేందుకు పనులు ప్రారంభించినట్లు కార్యదర్శి తెలిపారు.




## సింగరేణి సిఎండి చేఎస్సీ, ఎస్టి , బీసీ, సంక్షేమ సంఘాలతో సమీక్ష

*సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న 11 సింగరేణి ఏరియా లఎస్సీ , ఎస్టీ , బీసీ సంక్షేమ సంఘాలతో సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం నాయక్ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంట్రాక్టివ్ మీటింగ్ నిర్వహించారు. సత్తుపల్లి నుండి ఏరియా బీసీ కమిటీ నాయకులు , లైజనింగ్ ఆఫీసర్ , వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు గురించి నిర్వహించినటువంటి ఇంట్రాక్టివ్ వీడియో కాన్ఫరెన్స్ లో సి అండ్ ఎం.డి బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ కోసం మరియు సంస్థ స్థితిగతుల కోసం సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు కార్మికులందరూ సమిష్టి కృషితో పని చేయాలని సూచించారు. అదేవిధంగా సింగరేణిలో వివిధ డిపార్ట్మెంట్లో ఉన్న అధికారులు సింగరేణి ప్రస్తుత పరిస్థితుల గురించి సీఎండీ బలరాం నాయక్ వివరించారు. ఈ ఇంటరాక్టివ్ వీడియో కాన్ఫరెన్స్ లో సత్తుపల్లి నుండి బీసీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ సత్తుపల్లి , కొత్తగూడెం ఏరియా ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించారు. ఏరియాలో అధికారులు , ఉద్యోగులు సమిష్టి కృషితో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో తోడ్పడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎస్సీ , ఎస్టీ , బీసీ సంక్షేమ సంఘం నాయకులు , ఏరియా బిసి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ , ధార భీమయ్య , తీగల క్రాంతి కుమార్ , సూర్య ప్రకాష్ , భానోత్ అశోక్ , మోహన్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహకరిద్దాం

**- జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు**



*పెనుబల్లి, జూన్ 01, ప్రభాతవార్త:*

కల్లూరులో జూన్ 8 ఆదివారం జరిగే జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలిరావాలని జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు అన్నారు. ఆదివారం పెనుబల్లిలో నిర్వహించిన మండల ముఖ్య సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలు అందించాలని మండల, పట్టణ కమిటీలను కోరారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి, పేద, మధ్యతరగతి వారి ఉద్ధరణ కోసం అందరూ సంయుక్తంగా కలిసి పాటు పడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ వనమాసత్య ప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి కొప్పరపు బలరామ్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పసుమర్తి రామకృష్ణారావు, మండల అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథం, పట్టణ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య నాయకులు నాగు బండి ప్రభాకర్ రావు, చిట్టూరి సత్యనారాయణ వేముల కిరణ్, మిట్టపల్లి కిరణ్, వర్తక సంఘ అధ్యక్షులు నాగు బండి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

-ఎంఇవో బి.చలపతిరావు వెల్లడి

-ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం





నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:

విద్యార్థులు చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని సత్యసాయి ధ్యాన మందిరం నందు స్థానిక భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయన శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి ఎంఇవో బి.చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటు ఉపాధ్యయులను, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించాలని ఆయన చెప్పారు. పదవ తరగతిలో మంచి ఫలితాలతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, క్యాంప్ చైర్మన్ వల్లంచెట్ల భాస్కరరావు, వైస్‌చైర్మన్ చిట్ల భాస్కరరెడ్డి, మాజీ అధ్యక్షులు గెల్లా జగన్‌మోహన్‌రావు, మచ్చా రఘుపతిరావు, కనపర్తి కోటేశ్వరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, ఈసి సభ్యులు కొత్త రమేష్, దేవరశెట్టి లక్ష్మణరావు, రాయల రమేష్, గరిణే వెంకటేశ్వర్లు, మందడపు వెంకటేశ్వర్లు, ఖాసీంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సంతోషంగా ఉన్నారు

-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:



ఇందిరమ్మ రాజ్యంలో పేదలు అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనాయని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన చెప్పారు. ఆదివారం అజయ్‌తండాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరిందని ఆయన చెప్పారు. వీలైనంత తొందరగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమ ంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు మామిడి వెంకన్న, తేజావత్ శివాజీ, ఇందిరమ్మ కమిటి సభ్యులు బాణోత్ బాలాజీ, తేజావత్ నరేష్, తేజావత్ బోడి, బాణోత్ పీకమ్మ, హౌజింగ్ ఏఇ లింగేశ్వర్, అజయ్‌తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల వనభోజన ఆత్మీయ సమ్మేళనం



మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోచమ్మ పండుగ వనభోజనాలను సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉదయం వేకువ జామున సభ్యులందరు డప్పు చప్పులతో పోచమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనం సమర్పించి, గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని,అందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు.ఈసందర్భంగా సభ్యులందరు పిల్లపాపలు కుటుంబసభ్యులు అందరూ ఒక దగ్గరకు చేరి,పోచమ్మ తల్లికి పూజలు చేసి, సామూహిక భోజనాలతో పాటు,ఆటపాటలతో ఆహ్లాదకరంగా గడిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు కుటుంబాలతో సహా పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం జాతర దినం కావడంతో భక్తుల సందడి అధికంగా నెలకొంది ఈ సందర్భంగా భక్తులు వివిధ జిల్లాలతో పాటు వివిధ రాష్ట్రాల నుండి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట మొదలగు మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి నీ కోరుకోంగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న దేవుడని వారన్నారు స్వామివారి లీలలు అంతింత కాదని స్వామివారిని కోరుకొని మొక్కగానే ఆపదలు గట్టెక్కించే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామిని భక్తులు అన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు చేపట్టిన ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి భక్తులకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేసినారు.



# నూతన కార్యవర్గం నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా స్థాయి ఏటీవైఎ పీఏటివైఎ జనరల్ బాడీ మీటింగ్ కోరుట్లలోని అస్సుంప్షన్ హైస్కూల్లో ఆదివారం జరిగింది. ఈ ఎన్నికలకు ఈ ముఖేష్ తెలంగాణ సెక్రెటరీ జూమ్ మీటింగ్లో, ఎలక్షన్ కు అబ్జర్వర్ గా ఎం. ప్రభాకర్ హాజరై ఎలక్షన్లు నిర్వహించారు. ఈ ఎలక్షన్లో అధ్యక్షునిగా వాసం నవీన్ కుమార్, సెక్రటరీగా కొక్కుల రాజేష్, వైస్ ప్రెసిడెంట్ గా గౌటి రవీందర్, గాజేంగి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వాసాల రాజు, వాసం సంజయ్ కుమార్, ట్రెజరర్ గా మైపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గౌటి శ్రీనివాస్, జక్కుల నవీన్, కుత్తల విజయ్, బౌరే శ్యామ్, గడ్డం సుమతి, గంగసాగర్, విజ్ఞాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిఈటిలు వెంకటరెడ్డి గంగాధర్, చిలుక లక్ష్మీనారాయణ, పిఈటి, పీడీ లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించిన కోరుట్ల, మెట్‌పల్లికి




# చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్

కోరుట్ల, ప్రభాతవార్త :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పట్టణంలోనీ ఆర్యవైశ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు మే 30న నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్ 15 మంది పాల్గొని వరుసగా రెండు గోల్డ్ మెడల్, ఒక సిల్వర్ మెడల్ ,నాలుగు బ్రాంజ్ మోడల్ ,తొమ్మిది పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది. ఈ సర్టిఫికెట్స్ ని, మెడల్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కురువ శ్రీహరి చేతుల మీదుగా ప్లేయర్స్ అందుకున్నట్లు మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్ నావనంది రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ గాందే సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో

# పట్టణ సిపిఐ కార్యదర్శిగా మారిశెట్టి ఏకగ్రీవంగా ఎన్నిక

నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:



నేలకొండపల్లి పట్టణ సిపిఐ కార్యదర్శిగా మారిశెట్టి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు పట్టణ సిపిఐశాఖ మహసభ జరిగింది. ఈ సమావేశంలో స్థానిక పట్టణ సిపిఐ సహయ కార్యదర్శులుగా కాశబోయిన అయోధ్య, షేక్.అబ్దుల్‌సలాం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. అర్హులైె పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని, మహిళలకు నెలకు రూ.2500లు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద యువకులకు అవకాశం కల్పించాలని, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వాలని, కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా తులం బంగడారం ఇవ్వాలని వారు తీర్మానాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కన్నీళ్లేనా!

**అడబిడ్డలకు శూన్య "హస్తం"..**

**గూడు చెదిరిన పక్షుల్లా నల్లపునేని కోటయ్య కుటుంబం..**

**దశాబ్దాల సేవలకు రోడ్డున పడేసేలా బహుమానం..**

**అక్రమ రిజిస్ట్రేషన్లతో అవిరైపోయిన ఆస్తులు..**

**పాపంలో పాలుపంచుకున్న రెవెన్యూ అధికారులు..**

**ఒంటరి మహిళల గోడు పట్టని కాంగ్రెస్ నేతలు..**

**మాటలకే పరిమితమైన మంత్రి పొంగులేటి హామీలు**



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు కుడి భుజంగా.. కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా.. తుది శ్వాస వరకూ పార్టీ కోసమే పనిచేసిన నల్లపునేని కోటయ్య కుటుంబం ఇప్పటి కాంగ్రెస్ నేతలకు పట్టనిదైపోయింది. పార్టీ సేవలో ఎన్నో ఆస్తులు కోల్పోగా మిగిలిన 5 ఎకరాల భూమి కూడా కోటయ్య కుటుంబ సభ్యులకు దక్కనీయకుండా దళారుల పాలైన తీరు సర్వత్రా చర్చనీయాంశమైంది. అభాగ్యులకు అండగా నిలవడమే తప్ప ఏనాడు ఎవరికీ చేజాపని ఆ కుటుంబం నేడు న్యాయం కోసం కొంగుజాచి ప్రాధేయపడుతున్నా నేతలకు పట్టని వైనం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కుటుంబంలో ఐదుగురికి చెందాల్సిన 5 ఎకరాల భూమిని ఒంటరి మహిళలు అని కూడా జాలిచూపక దొడ్డి దారిన కాజేసిన దళారులకు రెవెన్యూ అధికారులు కూడా కొమ్ముకాయడం ఆ కుటుంబానికి జరిగిన అన్యాయానికి అద్దం పడుతోంది. సాక్షాత్తూ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోనే రెవెన్యూ అధికారులు ఈ పాపంలో పాలుపంచుకోవడం.. కోటయ్య కుటుంబానికి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చినా ఫలితం లేకపోవడం వెరసి గూడుచెదిరిన పక్షుల్లా ఆ కుటుంబం భోరున విలపిస్తోంది.

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లపునేని కోటయ్య మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో కాంగ్రెస్ కీలక నేతగా వ్యవహరించారు. పాలేరు నియోజకవర్గంలో ముఖ్యనేతగా కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ఐదు దశాబ్దాల కాలంలో పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారు. పార్టీ కోసం ఎన్నో ఆస్తులు కోల్పోయిన ఆయన చివరకు ఐదెకరాల భూమిని తన కుటుంబానికి మిగిలించారు. నల్లపునేని కోటయ్య, పార్వతమ్మ దంపతులకు ఏకైక కుమార్తె కృష్ణ వేణి ఉండగా వారసత్వంగా ఐదెకరాల భూమి ఆమెకు లభించింది. కృష్ణవేణికి ఏడుగురు సంతానం కాగా వారిలో ఒక కుమారుడు ఆరుగురు కుమార్తెలు తన తల్లిదండ్రుల ద్వారా తనకు వారసత్వంగా వచ్చిన భూమిని కృష్ణవేణి తన సంతానాన్ని పెంచి పోషించారు. కృష్ణవేణి సంతానంలో ఐదుగురికి వివాహాలు కాగా ఇద్దరు కుమార్తెలు అవి వాహితులుగా ఉన్నా రు. కాగా కుటుంబానికి దూరంగా ఉంటున్న కృష్ణవేణి మనువడు ద్వారా సదరు ఐదెకరాల భూమిని దొడ్డిదారిన కొందరు దళారులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా కుటుంబ సభ్యుల అభ్యంతరాలను కూడా పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. కుటుంబంలో వివాహం కాని అవివాహుతులు కూడా ఉన్నారని తెలుసుకోకుండా సదరు ఆస్తి ఏడుగురికి చెందిన వివరాలు తెలుసుకోకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వెనుక భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న మద్దులపల్లిలో ఒక ఎకరం భూమి రూ.ఐదు కోట్ల నుంచి పది కోట్ల వరకు పలుకుతుండడంతో అక్రమార్కుల చూపు ఈ భూమిపై పడింది. కుటుంబంలో ఇతర వారసత్వం ప్రమేయం లేకుండా రూ.కోట్ల రూపాలయల విలువైన భూమిని లక్షల్లో కాజేయడానికి గాను దళారులు, రెవెన్యూ అధికారులు పెద్ద మొత్తంలో అమ్యామ్యాలు అందడంలోనే ఈ పాపంలో వారు పాలుపంచుకున్నట్లు కనిపిస్తోంది. వివాహాలు కాని ఒంటరి మహిళలు ఇద్దరు ప్రస్తుతం ఈ భూమి మీదనే ఆధారపడి జీవిస్తుండగా ప్రస్తుతం ఆ భూమి దొడ్డిదారిన దళారుల పాలవడంతో వారు దిక్కులేని పక్షుల్లా బోరున విలపిస్తున్నారు.

**తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ : ఖమ్మం రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్**

తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ విషయమై సదరు వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టాం.

**మంత్రి పొంగులేటి హామీ ఇచ్చినా..**

ఇటీవల ఓ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృష్ణవేణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తమకు జరిగిన అన్యాయాన్ని సదరు బాధిత మహిళలు మంత్రి ముందు వెళ్లబుచ్చుకోగా తక్షణమే చర్యలు తీసుకుని తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీ ఇచ్చి నెలలు గడిచిపోతున్నా అక్రమ రిజిస్ట్రేషన్‌పై కనీస విచారణ కూడా జరిగిన పాపాన పోలేదు.

**రెవెన్యూ అధికారుల డబుల్ గేమ్..**

ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిన సదరు అక్రమ రిజిస్ట్రేషన్‌పై గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రెవెన్యూ అధికారులు మాట మార్చారు. తప్పుడు ధ్రువపత్రాలతో తనను తప్పు దారి పట్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తహశీల్దార్ తాజా గా పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్లపునేని కోటయ్య గురించి, కుటుంబ సభ్యుల గురించి మండలంలో అందరికీతెలిసిన అంశమే అయినా అడ్డదారిని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి తమకేమీ తెలియదన్నట్లుగా రెవెన్యూ అధికారులు డబుల్ గేమ్ ఆడుతుండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

## నేటి నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకల నిర్వహణ

**రాజీవ్ యువ వికాసం యూనిట్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, జూన్ 1, ప్రభాత వార్త**

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 400 గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రతి నియోజక వర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజకవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.

ఆయా నియోజకవర్గాల్లో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించి వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జీకేవోసీలో సింగరేణి వనమహోత్సవం

**- డంప్ యార్డులో మొక్కలు నాటిన సింగరేణి సీఎండీ**

**- పాల్గొన్న డైరెక్టర్లు, జీఎంలు, కార్మికులు**

**కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త:**



సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం ఏరియా లోని జికేటసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సీఎండీ బలరాం (ఐఆర్ఎస్) పాల్గొన్నారు.ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంస్థ సీఎండీకి పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,000 పైచిలుకు మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 300 మొక్కలను నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేస్తున్నామని, దానిలో భాగముగా ఈ రోజు ఓసి నందు 01 హెక్టార్లలో దాదాపు 500 మొక్కల మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్ గారు నూతనంగా ప్రారంభించిన జల సిందువు నీటి బిందువు కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు ఎనిమిది కుంట చెరువులను తీయాలని నిర్దేశించారు, అందులో భాగంగా ఆ నిర్మాణ పనులు అన్ని పూర్తయ్యాయని జిఎం గారు తెలియజేశారు, జీకే ఓసి లోని నిర్మించిన కుంటచెరువుని చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఆన్ ప్లానింగ్ అండ్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అండ్ ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ మోహన్ చంద్ర పర్జిన్, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, జిఎం ఎన్విరాన్మెంట్ బి. సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓ సి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జే గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఎస్ఓ టు జిఎం జీవి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేటసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, జికేటసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్‌పిసి సిబ్బంది మరియు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.